జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం, మే 12, 2024 పేజీలు : 9






## విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి

- రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి
- ప్రభుత్వ నిబంధనల మేరకు ఎరువులు విత్తనాలు అమ్మాలి
- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

జగిత్యాల ప్రతినిధి, మే 11 (ప్రజాజ్యోతి) : వ్యవసాయంలో రైతుల డిమాండ్ మేరకు డీలర్లు విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు సకాలంలో అందుబాటులో ఉంచాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. శనివారం మిగతా 2లో..



## పలుచబడ్డ గులాబీ రేకులు

### జనజాతర నుంచి.. రోడ్ షోలకు పరిమితం

**ప్రజాదరణలో తేడా వచ్చిందా..? బిఆర్ఎస్‌కు ఈ ఎన్నిక పరీక్షే.. మొక్కుబడిగా సాగుతోన్న ప్రచారం దూసుకెళ్తున్న బిజెపి, కాంగ్రెస్‌లు!**

కరీంనగర్ ప్రజాజ్యోతి బ్యూరో: మలిదశ తెలంగాణ ఉద్యమం నుంచి కరీంనగర్‌లో ప్రాభవాన్ని చాటుకుంటూ వస్తోన్న నాటి టిఆర్ ఎస్, ప్రస్తుత బిఆర్ ఎస్ పార్టీ ఇప్పుడు తిరోగమన స్థితిలో కొనసాగుతోందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. పార్టీ ప్రారంభం నుంచి నిన్న మొన్నటి వరకు జన జాతరలను తలపి ంచిన ఆ పార్టీ సభలు, సమావేశాలు ఇప్పుడు జాడ లేకుండా పోయాయి. వేలాది మంది జనాలతో భారీ బహిరంగ సభలను నిర్వహించిన ఆ పార్టీకి ఇప్పుడు రోడ్ షోలకు పరిమితం కావాల్సిన పరిస్థితి నెలకొంది. ఇటీవల కరీంనగర్‌లో జరిగిన ఆ పార్టీ అధినేత కెసిఆర్ నిర్వహించిన రోడ్ షో కూడా సాదాసీదాగా కొనసాగడం పట్ల పలు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. స్థానికంగా బిఆర్ ఎస్ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ రోడ్ షోకు ఆశించిన మేర జనాలు హాజరు కాలేదన్నది సొంత పార్టీ నేతలే పేర్కొంటున్నారు. రాష్ట్రంలో అధికారం కోల్పోయిన మిగతా 2లో..





## కరీంనగర్ లో కాంగ్రెస్‌దే గెలుపు

- మంత్రి పొన్నం ప్రభాకర్
- రాజేందర్ రావు గెలుపు ఖాయం
- ఎమ్మెల్సీ కోదండారాం
- నిరంతరం ప్రజా సేవ చేస్తా
- కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్ రావు
- భారీ ఎత్తున జనప్రదర్శన, బైక్ ర్యాలీ

కరీంనగర్, మే 10, ప్రజా జ్యోతి: కరీంనగర్ లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు ఖాయమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ ప్రదర్శన తీశారు. గీతాభవన్ చౌరస్తా నుండి ప్రారంభమైన మిగతా 2లో..

## జవాన్లను అవమానించిన కాంగ్రెస్ కు ఓటేస్తారా?



- సర్జికల్ స్ట్రయిక్స్ కోరే వాళ్లంతా బీజేపీకి ఓటేయండి
- గాడిద గుడ్డు పెట్టదు... కాంగ్రెస్ హామీలను అమలు చేయదు..
- మళ్లీ కాంగ్రెస్ ను నమ్మి ఓటేస్తే మనకు మిగిలేది గాడిద గుడ్డే
- గాడిద గుడ్డుతోనే కాంగ్రెస్ గ్రాఫ్ పూర్తిగా పడిపోయింది
- ఫోన్ ట్యాపింగ్ లో అడ్డంగా దొరికిన కేసీఆర్ ను ఎందుకు అరెస్ట్ చేయలేదు
- కేసీఆర్...చిలుక జోస్యం దందా మొదలు పెట్టిండు.
- కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ఓటుకు రూ.వెయ్యి నుండి రూ.5 వేలు ఇస్తున్నరు
- పైసలు పట్టుకోండి.... పేదలకు పంచండి
- ముగ్గురు అభ్యర్థులను బేరీజు వేయండి
- కుటుంబాన్ని దూరం పెట్టి మీకోసం నిరంతరం కొట్లాడుతున్నా
- వాళ్లిద్దరూ ఎన్నడైనా మీ కోసం ఎన్నడైనా కొట్లాడారా?
- వాళ్లు నాన్ లోకల్... అందుకే కరీంనగర్ పార్లమెంట్ పై సవతి ప్రేమ*
- కేసీఆర్ గడీలు బద్దలు కొట్టి గద్దె దించిన చరిత్ర మాది
- రైతులను అరిగోస పెడితే... కాంగ్రెస్ ఎన్నడైనా పోరాడిందా?
- ఏనాడైనా ప్రజల కోసం కాంగ్రెసోళ్లు జైలుకు పోయారా?
- 6 గ్యారంటీలను అమలు చేయని కాంగ్రెస్ పార్టీ నేతన్న సమస్యలు పరిష్కరిస్తుందా.?
- మీ పక్కా లోకల్ బిడ్డనైన నన్ను భారీ మెజారిటీతో ఆశీర్వదించండి*
- సిరిసిల్ల బైక్ ర్యాలీలో బండి సంజయ్ హాట్ కామెంట్స్
- భారీ ఎత్తున తరలివచ్చి బైక్ ర్యాలీలో పాల్గొన్న యువత

9లో..

## కరీంనగర్ లో కాంగ్రెస్ జోష్

### క్షేత్ర స్థాయిలో పెరిగిన గ్రాఫ్



ప్రజా జ్యోతి కరీంనగర్ బ్యూరో: కరీంనగర్ లో కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగిందా...అభ్యర్థి ఎంపిక ఆలస్యమైనా క్షేత్రస్థాయిలో బలం పెంచుకున్నాడా... రాహుల్ గాంధీ రాకపోయినా ప్రచారం జోరుగా సాగించారా... అంటే ఔననే సమాధానం వస్తుంది. మార్పు కోసం ఓటర్ల ఎదురు చూస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఒకప్పటి కాంగ్రెస్ కంచుకోట కరీంనగర్ తమ స్థానాన్ని సుస్థరం చేసుకునే పనిలో నిమగ్నమయ్యింది. ఉద్యమాల ఖిల్లా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రెండు పార్లమెంట్ పెద్దపల్లి కరీంనగర్ ఉండగా కరీంనగర్ లో ఈసారి విలక్షణమైన తీర్పు రాబోతుందా అనే చర్చసాగుతుంది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ నుంచి వెలిచాల రాజేందర్ రావు పోటీ చేస్తుండగా బిజేపి నుంచి సిట్టింగ్ ఎంపీ బండి సంజయ్, బిఆర్ఎస్ నుంచి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ పోటీ చేస్తున్నారు. ప్రదాన పార్టీల అభ్యర్థులతోపాటు 28 మంది బరిలో నిలిచారు. మూడు ప్రదాన పార్టీల అభ్యర్థుల హోరాహోరీ ప్రచారం సాగించారు. ప్రచారం ముగిసే సమయం వరకు రాజకీయంగా పెనుమార్పులు చోటుచేసుకున్నాయి. ఐదు మాసాల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ నాలుగు, మిగతా 2లో..




## నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

- జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తాం
- జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్
- పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కేంద్రంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

జగిత్యాల క్రైమ్, మే 11 (ప్రజాజ్యోతి) : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రజలందరూ నిర్భయంగా ముందుకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కోరారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో 300 మంది జిల్లా పోలీస్, కేంద్ర బలగాలతో కలసి ఫ్లాగ్ మార్చ్ కవాతును జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ జెండా ఊపి ప్రారంబించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ జిల్లా కేంద్రంలోని మంచి నీళ్ళ బావి నుండి తీన్ కానీ, టవర్ సర్కిల్, న్యూ బస్ స్టాండ్ ప్రాంతాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన జరగబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జరగనున్న పోలింగ్ నకు ప్రజలంతా హాజరై తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామని అన్నారు. ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో పోలీసుల ఆధ్వర్యంలో 10 ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరిగిందని అన్నారు. జిల్లా పోలీసు సిబ్బందికి సహాయంగా కేంద్ర సాయుధ పోలీసు బలగాలు జిల్లాకు రావడం జరిగిందని అన్నారు. మద్యం, నగదు, ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో జిల్లా అడిషనల్ ఎస్పీలు వినోద్ కుమార్, భీం రావ్, ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, డీఎస్పీలు రవీంద్ర కుమార్, రఘు చందర్, ఇన్స్ పెక్టర్ వేణుగోపాల్, ఆరిఫ్ అలీ, రవి, రామ్ నరసింహారెడ్డి, ఖాన్, ఆర్ఐలు వేణు, రామకృష్ణ, జనిమియా, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలు సిబ్బంది పాల్గొన్నారు.

## కరీంనగర్ లో కాంగ్రెస్‌దే గెలుపు

మొదటిపేజీ తరువాయి..

ర్యాలీ నగరంలో ప్రధాన కూడాళ్ళ మీదుగా కొనసాగింది. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. దేశంలో కాంగ్రెస్ అధికారం చేపట్టడం ఖాయమని తెలియజేశారు. కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు సేవ సేయడం నా కర్తవ్యం అన్నారు. ప్రజలు సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. వేలాది మంది కార్యకర్తలు తరలి వచ్చారు. ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ కరీంనగర్ ఎంపీ గా రాజేందర్ రావును అత్యదిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికలు దేశంలో ప్రధాని ఎవరు ఉండాలి అనే దాని కోసం జరుగుతున్నాయని, దేశ ప్రజలు రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. తెలంగాణలో మెజార్టీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. మే 13న జరిగే పోలింగ్ లో కాంగ్రెస్ చేయి గుర్తుకు ఓటు వేసి వెలిచాల రాజేందర్ రావు ను అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.కాంగ్రెస్ కు మద్దతుగా యువకులు బైక్ ర్యాలీలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రచారంలో ప్రజలు కాంగ్రెస్ కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. జనంతో తెలంగాణ చౌరస్తా కిక్కిరిసి పోయింది. ఈ కార్యక్రమంలో వేలాది మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలుచబడ్డ గులాబీ రేకులు

(మొదటిపేజీ తరువాయి)

ప్రభావమో..? అభ్యర్థిత్వం పట్ల అనాసక్తతో గానీ బిఆర్ ఎస్‌కు ఆశించిన మేర సానుకూలత లభించడం లేదన్నది ఆ పార్టీ శ్రేణులే పేర్కొంటున్నాయి. ఇదే దశలో బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులు ప్రచార పర్వంలో జోరుగా దూసుకుపోతుండడం బిఆర్ ఎస్ విజయావకాశాలపై ప్రభావం చూపే అంశంగా మారేలా కనిపిస్తోంది. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో గతంలో కంటే భిన్నంగా బిఆర్ ఎస్ పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. ఈ ప్రాంతంలోని అసెంబ్లీ సెగ్మెంట్‌ల పరిధిలో గతంలో కంటే ఆ పార్టీ శాసనసభ్యుల ప్రాతినిధ్యం కరవవడంతో పాటు, ఆయా ప్రాంతాల్లో పార్టీ కార్యకర్తలను కూడగట్టుకుని ప్రచార పర్వంలో ముందుకు నడిపించే నాయకులు నామమాత్రంగా కొనసాగుతుండడం వల్ల బిఆర్ ఎస్‌కు గడ్డు పరిస్థితులే దాపురించాయన్నది విశ్లేషకుల అభిప్రాయం. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోనున్న ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో నాలుగు స్థానాల్లో కాంగ్రెస్ ప్రాతినిధ్యం వహిస్తుండడం, బిఆర్ ఎస్ మూడు స్థానాలకు పరిమితమైన నేపధ్యంలో గతంలో బిఆర్ ఎస్ ఆధిక్యం కొనసాగించిన ప్రాంతాల్లో కాంగ్రెస్ ప్రభావం పడనుందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. బిఆర్ ఎస్ ప్రాతినిధ్యం వహిస్తోన్న హుజురాబాద్, కరీంనగర్, సిరిసిల్ల నియోజకవర్గాల్లోనూ అసెంబ్లీ ఎన్నికలకు భిన్నంగా పరిస్థితులు తయారయ్యాయన్న వాదన ఉంది. ఆయా ప్రాంతాల్లో పార్టీ పట్ల ప్రజల్లో నెలకొన్న అనాసక్తత కారణంగా ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ప్రచార పర్వంలో పూర్తి స్థాయిలో చొరవ చూపలేదన్నది ఆ పార్టీ నేతలే పేర్కొంటున్నారు. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా హుస్నాబాద్, హుజురాబాద్ అసెంబ్లీ స్థానాల్లో అత్యధిక ఓట్లు సాధించిన బిఆర్ ఎస్, కెటిఆర్ ప్రాతినిధ్యం వహిస్తోన్న సిరిసిల్లలో నామమాత్రపు ఆధిక్యం సాధించింది. గతంలో నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో బిఆర్ ఎస్ ఎమ్మెల్యేలున్నప్పటికీ కరీంనగర్, మానకొండూర్, చొప్పదండి, వేములవాడ స్థానాల్లో బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ భారీ మెజార్టీని సాధించి విజయం సాధించారు. ప్రస్తుతం హుజురాబాద్, కరీంనగర్, సిరిసిల్ల ప్రాంతాల్లో బిఆర్ ఎస్‌కు చెందిన ఎమ్మెల్యేలే ప్రాతినిధ్యం వహిస్తుండగా, ఆయా ప్రాంతాల్లో ఆధిక్యం సాధించడం అన్నది ప్రస్తుతం ఆ పార్టీకి కత్తిమీద సాములా తయారైంది. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారం కోల్పోవడం ఒక వైపు, కరీంనగర్‌తో పాటు ప్రధాన ప్రాంతాల్లోని ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్, బిజెపిల పంచన చేరడం బిఆర్ ఎస్ విజయావకాశాలను ప్రభావితం చేసే అంశంగా పరిణమించాయి. గత ఎన్నికల సందర్భంగా బిఆర్ ఎస్‌కు అత్యధిక మెజార్టీ అందించిన హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రస్తుతం మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రాతినిధ్యం వహిస్తుండడం ఓట్ల శాతంపై ప్రభావం చూపనుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్‌రావుతో ఈ ప్రాంతానికి పెద్ద పరిచయం లేకున్నప్పటికీ పొన్నం ప్రభాకర్ అన్నీ తానై నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృత ప్రచారం సాగించడమే కాకుండా బిఆర్ ఎస్ శ్రేణులను పెద్ద ఎత్తున కాంగ్రెస్ వైపు మళ్లించారు. ఈ నేపధ్యంలో హుస్నాబాద్‌లో ఆధిక్యం కొనసాగుతుందన్న బిఆర్ ఎస్ ఆశలకు గండి పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ ఎస్ ఎమ్మెల్యే పాడి కౌషిక్ రెడ్డి ఆ పార్టీ అభ్యర్థి తరపున విస్తృత ప్రచారం సాగించారు. ఇప్పటి వరకు ఇక్కడ ప్రాతినిధ్యం వహించిన మాజీ మంత్రి ఈటల రాజేందర్ ప్రస్తుతం బిజెపిలో కొనసాగుతుండడం, ఇక్కడి సీనియర్ బిఆర్ ఎస్ నాయకుడు పెద్దిరెడ్డి ఇటీవలే బిజెపిలో చేరడం, ఇదే సమయంలో అధికార కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల అమలుపై విస్తృత ప్రచారం సాగిస్తుండడం బిఆర్ ఎస్ ఆధిక్యంపై ప్రభావం చూపనుందన్నది వాదన. ఇదే గాకుండా బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ప్రాతినిధ్యం వహిస్తోన్న సిరిసిల్ల నియోజకవర్గంలోనూ బిఆర్ ఎస్‌కు ఎదురుగాలి వీస్తోందన్న అభిప్రాయాలున్నాయి. అధికారం దూరం కావడం ఓ వైపు, పార్టీ నాయకులు ఒక్కరొక్కరుగా ఇతర పార్టీల్లో చేరడం మరో వైపు గతంలో నామమాత్రంగా ఉన్న ఆధిక్యాన్ని కూడా తగ్గించే పరిస్థితులు నెలకొన్నాయన్నాయి. కరీంనగర్ అసెంబ్లీ పరిధిలో ఇప్పటికే అధిక శాతం కార్పొరేటర్లు బిఆర్ ఎస్‌ను వదిలి కాంగ్రెస్, బిజెపిల్లో చేరడం, ఉన్న నాయకుల మధ్య పొసగక పోవడం బిఆర్ ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్‌కు తలనొప్పి అంశంగా మారింది. ఇక్కడ ముఖ్య ప్రజాప్రతినిధులు, నాయకుల్లో సఖ్యత లోపించడం, ఎడముఖం పెడ ముఖంగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటుండడం కార్యకర్తల్లోనూ నిస్తేజానికి కారణమవుతోంది. కరీంనగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రస్తుతం నెలకొన్న గడ్డు పరిస్థితుల నేపధ్యంలో బిఆర్ ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్ ఏ మేరకు ప్రజాదరణను సాధించి,విజయావకాశాలను మెరుగుపరుచుకుంటారో వేచి చూడాల్సిందే.

# కరీంనగర్ లో కాంగ్రెస్ జోష్

మొదటిపేజీ తరువాయి..

బిఆర్ఎస్ మూడు స్థానాలు గెలుచుకోగా బిజెపికి ఒక్క సీటు రాలేదు. కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలో వచ్చినప్పటికి ఓట్ల పరంగా చూస్తే పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ కంటే బిఆర్ఎస్ కు 5249 ఓట్లు ఎక్కువగా వచ్చాయి. ఐదు మాసాల్లో పరిస్థితులు తారుమారు అయ్యాయి. అభ్యర్థుల ఎంపిక నాటికి బిజెపి బిఆర్ఎస్ పోటీ నెలకొనగా తాజా పరిణామాల నేపద్యంలో కాంగ్రెస్ గ్రాఫ్ ఘననీయంగా పెరిగింది. కాంగ్రెస్ బిజెపి మద్య నువ్వా నేనా అన్నట్లు పోటీ సాగుతుంది. బిఆర్ఎస్ మూడో స్థానానికి పరిమితమయ్యే పరిస్థితులు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు బావిస్తున్నారు.

**మూడో స్థానం నుంచి ముందుకొచ్చిన కాంగ్రెస్**

కరీంనగర్ జిల్లా కేంద్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ బిజెపి మద్య గట్టి పోటీ నెలకొని ఎమ్మెల్యేగా బిఆర్ఎస్ కు చెందిన గంగుల కమలాకర్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్ పై మూడు వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కానీ ఐదు మాసాల్లోనే పరిస్థితి తారుమారు అయిన పరిస్థితి ప్రస్తుతం కనిపిస్తుంది. మూడో స్థానంలో ఉన్న కాంగ్రెస్ నామినేషన్ ల చివరిరోజున అభ్యర్థిని వెలిచాల రాజేందర్ రావును కాంగ్రెస్ ప్రకటించగా 17 రోజుల్లోనే అనూహ్యంగా కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగింది. నగరంలో ముస్లీం మైనార్టీలతోపాటు క్రిస్టియన్ మైనార్టీలు కాంగ్రెస్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అదే విదంగా కుల సంఘాల వారిగా కాంగ్రెస్ కు సపోర్ట్ గా నిలువడంతో పాటు మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ వెలిచాల జగపతిరావు కుమారుడు కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తుండడంతో పాతతరం నాయకులు ఓటర్ల వెలిచాలకు బాసటగా నిలుస్తున్నారు.

**నగరంలో శక్తి యాత్రలు..**

కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకు మద్దతుగా ఆయన కుటుంబసభ్యులు సైతం ప్రచారం సాగించి ప్రజలతో మమేకం అయ్యారు. చివరి రోజున కరీంనగర్ లో నాలుగు ప్రాంతాల నుంచి శక్తి యాత్రలు నిర్వహించారు. యాత్రలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తోపాటు కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు, డిసిసి అధ్యక్షులు మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తోపాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. అఖిరి మోఖ గా చివరిరోజున ప్రచారాన్ని పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా హోరెత్తించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని రేపు ఏ పథకం అమలు కావాలన్నా ప్రజలకు మేలు జరగాలన్నా కాంగ్రెస్ ద్వారనే సాధ్యమని అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు స్పష్టం చేశారు. కాంగ్రెస్ గెలుపు కరీంనగర్ లో మార్పుకు నాందికావాలని కోరారు.

**కోడ్ ముగియగానే...రేషన్ కార్డులు, పెన్షన్ లు**

పార్లమెంట్ ఎన్నికల కోడ్ ముగియగానే కొత్త రేషన్ కార్డులు ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. కొత్త పెన్షన్ లతోపాటు పాత పెన్షన్ అమౌంట్ ను పెంచుతామని, మహాలక్ష్మి పథకం క్రింద మహిళలకు 2500 రూపాయలు త్వరలోనే అందజేస్తామని తెలిపారు. రైతుల పంట రుణాలు ఆగస్టు 15లోగా మాఫీ చేస్తామని చెప్పారు. ఆరునెలలు కూడా కాక ముందే కాంగ్రెస్ ప్రభుత్వం పై కక్షగట్టి బిఆర్ఎస్ బిజెపి నేతలు విషం కక్కుతున్నారని విమర్శించారు. బిజెపి పైకి జై శ్రీరాం అంటూనే రిజర్వేషన్ కు రాంరాం చెప్పేందుకు సిద్ధమయ్యిందని ఆరోపించారు. మతాన్ని ప్రేరేపించి గెలువాలని బిజెపి అభ్యర్థి బండి సంజయ్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికలకు మూడు నెలల ముందే అభ్యర్థులను ఖరారైన బిజెపి బిఆర్ఎస్ కంటే క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ ప్రజలకు దగ్గరయిందని పక్కా లోకల్ అంటున్న బండి సంజయ్... తెలంగాణ ను అవమాన పరిచే విధంగా ప్రధాని మోదీ మాట్లాడితే ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పక్కాలోకలే కాదు... పూరాలోకల్ అని తెలిపారు. రక్తపాతాన్ని సృష్టించేలా ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతున్నారని..మోదీ మొహంలో భయం కనబడుతుందన్నారు. ఓట్లకోసం ఎదైనా చేయడానికి బిజెపి వెనుకాడడంలేదని విమర్శించారు. గోడ మీద పిల్లిలా కేసిఆర్ వ్యవహరిస్తున్నారని, రిజర్వేషన్ల పై కేసిఆర్ వైఖరేమిటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎంపిక ఆలస్యమైనా ప్రజల నుంచి మాకు మంచి స్పందన ఉందని లక్ష ఓట్ల మెజార్టీతో గెలుస్తామనే ధీమా వ్యక్తం చేశారు.

## విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి

మొదటిపేజీ తరువాయి..

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఐడిఓసి సమావేశ మందిరంలో 2024 వానాకాలం సీజన్ కు సంబంధించి విత్తనాలు, ఎరువుల డీలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ వానాకాలం పంట సీజన్లో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను సమయానికి అందుబాటులో ఉంచి అమ్మకాలు నిబంధనల మేరకు కొనసాగించాలని అన్నారు. డీలర్ల దుకాణాలలో ఆదికృత లైసెన్సులు లేకుండా వ్యాపారం కొన సాగించ రాదని, సమయానికి ముందే రెన్యువల్ చేయించాలని అన్నారు. ఈ పాస్ ద్వారానే అమ్మకాలు సాగించాలని అన్నారు. ఆన్లైన్, ఫిజికల్ స్టాక్ లలో వ్యత్యాసం ఉండకూడదని తెలిపారు. విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులకు స్టాక్ బోర్డ్ లు విడి విడిగా ఏర్పాటు చేసి నమోదు చేయాలని అన్నారు. స్టాక్ రిజిస్టర్ నిర్వహించాలని, స్టాక్ బోర్డ్ ను ఏ రోజుకారోజు క్రయ విక్రయాలు నమోదు చేయాలని తెలిపారు. స్టాక్ బుక్స్, బిల్ బుక్స్ సంభందిత వ్యవసాయాధికారి అధికారులచే దృవీకరించుకోవాలని తెలిపారు. విత్తనాలు, ఎరువులు రైతులకు విక్రయించే సమయంలో తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని తెలిపారు. ఆయా రసీదు పంట రకము, లాట్ నెంబర్, విత్తన పరీక్ష తేదీ, కాలం చెల్లిన తేది వంటి వివరాలను నమోదు చేయాలని అన్నారు. అలాగే రసీదు పైన రైతు పేరు, చిరునామ, సెల్ నెంబర్ తదితర వివరాలు రాయాలని అన్నారు. లూజ్ విత్తనాలు, ఎరువులు, కాలం చెల్లిన వాటిని అమ్మకూడదని, ఎంఆర్పీ ధరకు మాత్రమే అమ్మాలని, ధరల పత్రికలో ప్రతీ రోజు ధరలను ప్రదర్శించాలని తెలిపారు. వ్యవసాయ అధికారులు వారి పరిధిలోని డీలర్ల దుకాణాలను విధిగా తనిఖీలు చేయాలని, స్టాక్ లు పరిశీలించాలని తెలిపారు. ఈ నెల 13న జరుగనున్న లోకసభ ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ, వారి కుటుంబ సభ్యులు ఓటు వేయాలని తెలిపారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రతీ ఒక్కరు పాల్గొనాలని కోరారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారిణి వాణి మాట్లాడుతూ రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు డిమాండ్ మేరకు అందుబాటులో ఉంచాలని, నిబంధనల ప్రకారం సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ పీ.రాంబాబు, సహాయ సంచాలకులు కల్పన, మార్క్ ఫెడ్ అధికారి, డీలర్లు, పాల్గొన్నారు.

## ఆర్ కృష్ణయ్య పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి..



మెట్ పల్లి ప్రతినిధి మే 11 ( ప్రజా జ్యోతి) : ఆర్ కృష్ణ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలనిబీసీ విద్యార్థి సంఘం జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి నరేంద్ర అన్నారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ఆర్ కృష్ణాయ పై జరిగిన దాడిని తీవ్రంగాఖండిస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల కోసం ఎల్లవేళలా పోరాటం చేస్తున్న ఆర్.కృష్ణయ్య పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఆర్ కృష్ణయ్య ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల కోసం పోరాటం చేస్తున్న వ్యక్తి కాబట్టి ఆర్.కృష్ణయ్య కు భారీ బందోబస్తు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పుప్పాల రవి, విశాల్, సల్మాన్ ఖాన్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## టీ జీవన్ రెడ్డిని గెలిపించాలంటూ కాంగ్రెస్ నాయకుల వినూత్న ప్రచారం



మెట్ పల్లి ప్రతినిధి మే 11 ( ప్రజా జ్యోతి) : నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి టీ జీవన్ రెడ్డిని గెలిపించాలంటూ 21, 22 వార్డులలో డప్పు వాయిద్యాలతో కాంగ్రెస్ నాయకుల వినూత్న ప్రచారం నిర్వహించారు. శనివారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాలతో నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి టీ జీవన్ రెడ్డిని గెలిపించాలంటూ పట్టణంలోని 21, 22 వార్డులలో పట్టణ అధ్యక్షుడు జెట్టిలింగం, సీనియర్ పార్టీ కాంగ్రెస్ నాయకుడు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మహమ్మద్ షాకిర్ ల ఆధ్వర్యంలో డప్పు వాయిద్యాలతో సరికొత్త తరహాలో ప్రచారం నిర్వహించారు. 21, 22 వార్డులలో ఇంటింటికి తిరుగుతూ టీ. జీవన్ రెడ్డికి భారీగా ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలను వారు అభ్యర్థించారు.ఈ సందర్భంగావారుమాట్లాడారుప్రజల కోసం అనునిత్యం పాటుపడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వారు అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమ పథకాలు లభిస్తాయని వారు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో షేక్ మొహమ్మద్, జెట్టి లక్ష్మణ్, పుల్లూరు వెంకటేష్, సంపంగి రాజు, మహిళలు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## దేశ పౌరులందరు ఓటు హక్కు ను సద్వినియోగం చేసుకోవాలి

**కర్రె పావని రవి.. ఆదారణ సేవా సమితి అధ్యక్షురాలు**



ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: భారత రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్ని వర్గాల దేశ తలరాతను మార్చే ఈ ఓటు హక్కును అని ఆదరణ సేవా సమితి అధ్యక్షురాలు కర్రె పావని రవి లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కుకు ఉన్న ప్రాముఖ్యతను ఇతరులకు, స్నేహితులకు, మిత్రులకు, అలాగే ప్రజలందరికీ తెలియజేయాలి ఈ నెల 13న సోమవారం జరిగే ఎన్నికలలో ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఒక మంచి నాయకుడిని ఎన్నుకోవడం ద్వారా భవిష్యత్ తరాల తల రాతను మార్చే అవకాశం ఉంటుందని ముఖ్యంగా కొత్తగా నామోదు చేసుకున్న యువతి యువకులు కూడ పెద్దఎత్తున ఓటింగ్ లో పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పని చెయ్యాలని కోరుతున్నామని ఆదరణ సేవా సమితి అధ్యక్షురాలు కర్రె పావని రవి అన్నారు.

# అదే పార్టీ జెండా ... అదే పార్టీ కండువా

- **కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కై పనిచేస్తున్న ఎర్రోళ్ల హనుమాండ్ల యాదవ్.**

మెట్ పల్లి ప్రతినిధి మే 11 ( ప్రజా జ్యోతి) : అదే పార్టీ జెండా అదే పార్టీ కండువా కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి అనుక్షణం పాటుపడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న నాయకుడు ఎర్రోళ్ల హనుమాండ్ల యాదవ్ తీరును పలువురు అభినందిస్తున్నారు.పార్టీ సిద్ధాంతం అనేది లేకుండా స్వార్థపూరిత సంకుచిత స్వలాభం కోసం పార్టీలు మారుతున్న నేటి సమాజంలో కొందరు నాయకులు నమ్మిన పార్టీ కోసం సుదీర్ఘకాలంగా సేవలందిస్తూ ప్రజలచే మన్ననలు అందుకుంటున్నారు. మెట్ పల్లి పట్టణంలో నిరుపేద రైతు కుటుంబానికి చెందిన ఎర్రోళ్ల హనుమాన్ల యాదవ్.. అప్పట్లో ఇందిరా గాంధీ గరీబి హటావో నినాదానికి



ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన.. నాటి నుండి నేటి వరకు పార్టీ మారకుండా యుక్త వయసు నుండి యువజన కాంగ్రెస్ నాయకుడిగా మెట్ పల్లి పాత తాలూకా పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో ప్రజలను కాంగ్రెస్ పట్ల చైతన్యవంతులను చేస్తూ పలు విధాలుగా సేవలందించారు.స్థానిక సంస్థల ఎన్నికలలో చురుకుగా పాల్గొనే ఆయన.. మొన్నటి సార్వత్రిక ఎన్నికలలో సైతం కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం ఆరు గ్యారంటీల ప్యాకేజీని ఇంటింటికి వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికలలో పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి కోసం మండుటెండలను సైతం లెక్కచేయకుండా పట్టణంలో ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. పూటకో పార్టీ మారుస్తూ కండువాలు ధరిస్తున్న నాయకుల తీరు చూసి అసహ్యించుకుంటున్న ప్రజలు, సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ.. నేటికీ భుజంపై అదే కండువాతో ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హనుమాన్ యాదవును చూసి ప్రజలుఅభినందిస్తున్నారు. పార్టీ అప్పజెప్పిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తించే ఇలాంటి అరుదైన సీనియర్ నాయకులను అధిష్టానం గుర్తించి, నామినేటెడ్ పోస్టులతో వారికి సముచితమైన గౌరవం కల్పించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మెట్ పల్లి ప్రతినిధి మే 11 ( ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ నాయకులు మెట్ పల్లి పట్టణంలో జువ్వాడి నరసింగ రావు, కొమిరెడ్డి కరంచంద్ ఆదేశాల మేరకు శనివారం 16,17 వార్డులలో ఇంటింటికి వెళ్లి నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలల్లో 6 గ్యారంటీలు అమలు చేస్తుందని, గ్యారెంటీ కార్డులను వివరిస్తూ, అలాగే జీవన్ రెడ్డి గెలిస్తే మెట్ పల్లి పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని వారు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, 16,17వ వార్డు ఇన్చార్జిలు దోనోజు వెంకటేష్, బుర్రోల్ల సాయిచంద్, పొట్ట ప్రేమ్, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పెంట ప్రణయ్, వన్నెల గంగారం ,ఎన్ ఎస్ యు ఐ నాయకుడు పాలెపు షేర్ భరత్, పెంట లక్ష్మి, జ్యోతి, మహిళలు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధికి పాటుపడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం

- **కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు షాకీర్**



మెట్ పల్లి ప్రతినిధి మే 11 ( ప్రజా జ్యోతి) : మహిళల అభివృద్ధికి పాటుపడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు షాకీర్ అన్నారు. శనివారం పట్టణంలోని 12వ వార్డు లోని రబ్బానిపుర కాలనీ, డిడి నగర్ కాలనీ, అయ్యప్ప దేవాలయ ప్రాంతం, టీచర్ కాలనీ, అర్బన్ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డికి మద్దతునిచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయా వార్డు ప్రజలతో తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తూ వార్డు ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని ఇతర పార్టీల వాళ్ల మాటలు తప్ప వాళ్లతో అభివృద్ధి జరగదని పేర్కొన్నారు. వారు చెప్పే కల్లబొల్లి మాటలను ప్రజలు ఎవరు నమ్మవద్దని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తోనే సంక్షేమ పథకాలు మహిళా పథకాలు రుణ పథకాలు పింఛన్లు అనేక రకాల పథకాలు లభిస్తాయని ఆయన అన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి భారీ ఎత్తున ఓట్లు వేసి జీవన్ రెడ్డిని గెలిపించి వార్డు సత్తా చూపాలని ఈ సందర్భంగా షాకీర్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సమైక్య సంఘం అధ్యక్షురాలు పిట్ల లక్ష్మి, స్వప్న, పోశాని, లక్ష్మి లతోపాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, వార్డు నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిజామాబాద్ ఎంపీ గా బాజిరెడ్డి గోవర్ధన్ నే గేలిపించండి

జగిత్యాల టౌన్, మే 11 (ప్రజాజ్యోతి): మే 13 న జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజానీకానికి తెలిజేస్తున్నామని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ విలేఖరులతో సమావేశంలో వెల్లడించారు. పార్లమెంట్ పరిధిలోని ప్రతి కార్యకర్త అంకిత భావంతో పని చేసి సహకరించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రజలు కూడ ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించిన ప్రజానీకానికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని రాష్ట్ర ప్రభుత్వం కూడ స్పందన లేకపోవడం బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపీగా బాజిరెడ్డి గోవర్ధన్ గెలిస్తే పార్లమెంట్ లో కొట్లాడి హక్కుల కోసం పోరాడే వ్యక్తి గోవర్ధన్ అని



ఎమ్మెల్యే పేర్కొన్నారు. జడ్పీ చైర్ పర్సన్ దావా వసంత మాట్లాడుతూ నెల రోజులు బీఆర్ఎస్ కార్యకర్తలు నిరంతరం కష్టపడి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపి ఎంపీ అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్ గారిని గెలిపించాలని మీడియా ముకంగా వసంత తెలియజేశారు. వారి వెంట మహేష్, గట్టు సతీష్, తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి అధికారంలోకి రావడం పక్కా

- మా బామ్మర్దులు ఓవైసీలు
- కేటీఆర్ ఓ నాస్తికుడు
- కెసిఆర్ కు ముస్లింల ఓట్లే కావాలా.. హిందువుల ఓట్లు వద్దా
- బండిని భారీ మెజారిటీతో గెలిపించండి
- ఎమ్మెల్యే రాజాసింగ్

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: దేశంలో మరోసారి భారతీయ జనతా పార్టీ అధికారం చేపట్టడం పక్కా అని ఎమ్మెల్యే రాజాసింగ్ తెలియజేశారు. శనివారం కరీంనగర్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కి మద్దతుగా నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రచారంలో ప్రజలు బిజెపి కి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఈ ఎన్నికలు దేశంలో ప్రధాని ఎవరు ఉండాలి అనే దాని కోసం జరుగుతున్నాయని, దేశ ప్రజలు రాహుల్ గాంధీ లాంటి పప్పును ప్రధాని చేయడానికి ఇష్టపడరన్నారు. దేశం కోసం ధర్మం కోసం మోడీ విశేషంగా కృషి చేస్తున్నారని మూడోసారి ప్రధానిగా మోడీ ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమన్నారు. తెలంగాణలో మెజార్టీ స్థానాలను కాషాయ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. కెసిఆర్ కు ముస్లిం ఓట్లే కావాలా హిందువుల ఓట్లు అక్కర్లేదా అని ప్రశ్నించారు. కార్నర్ మీటింగ్లో కేసీఆర్ బండి సంజయ్ ని గలిజోడు అంటున్నాడని, లిక్కర్ కేసులో ఒక కవితను జైలుకు పంపినందుకు బండి గలిజోడా అని ప్రశ్నించారు. ఓవైసీలు మా బామ్మర్దులు అని, కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక వారు ఎక్కడ ఉంటారో ప్రజలందరూ చూడాలన్నారు. ధర్మం కోసం పోరాడే బండి సంజయ్ నీ బంపర్ మెజార్టీతో గెలిపించాలని కోరారు.కేటీఆర్ ఫోన్ నాస్తికుడు అని అలాంటి వ్యక్తికి శ్రీరాముడి విలువ ఎలా తెలుస్తుందన్నారు. గతంలో మీ అయ్య కేసిఆర్ హిందుగాళ్లు బొందుగాళ్లంటే సంజయన్న ఏం చేసిండో గుర్తుంచుకోవాలన్నారు. 1950 నుండి ఇప్పటిదాకా ముస్లిం జనాభా 43 శాతం పెరిగిందని హిందువుల జనాభా 8 శాతం తగ్గిందన్నారు.భారత్ ను ఇస్లామిక్ దేశంగా మార్చడానికి కాంగ్రెస్ కూటమి పార్టీలు కుట్ర చేస్తున్నాయన్నారు. ఈసారి మోదీ అధికారంలోకి వస్తే అందరికీ ఒకటే విధానం తీసుకురాబోతున్నారని, ఇద్దరు పిల్లలనే కనాలనే నిబంధన పెట్టి తీరుతారన్నారు.(మా బామ్మర్ధులు ఒవైసీలు అడ్డగోలుగా మాట్లాడుతున్నరాని, వాళ్లు మానసిక రోగంతో బాధపడుతున్నరన్నారు. వాళ్లను మెంటల్ ఆసుపత్రిలో చేర్చాలని,15 నిమిషాలు టైమిస్తే హిందువులను నరికి చంపుతామంటున్నారన్నారు.మే 13న జరిగే పోలింగ్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.



## నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కు మద్దతుగా ర్యాలీ

జగిత్యాల టౌన్, మే 11 (ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్ నుండి కొత్త బస్టాండ్ రాంబజార్ టవర్ సర్కిల్ మార్కెట్ రోడ్డు మోచి బజార్ తహసిల్ చౌరస్తా యావర్ రోడ్డు టౌన్ హాల్ వరకు బిఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ను మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్, మాజీ మంత్రి గొడిసెల రాజేశం గౌడ్ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు గట్టు సతీష్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, బిఅర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పార్టీ వివిధ అనుబంధ విభాగాల నాయకులు, పాల్గొన్నారు.

## ఎంఐఎం ను కరీంనగర్లో బలోపేతం చేద్దాం.. బల్దియాపై ఆకుపచ్చ జెండా ఎగురవేద్దాం

**ఎంఐఎంలో చేరిన మాజీ కార్పొరేటర్, వార్డ్ మెంబర్, 50మంది వివిధ పార్టీల నాయకులు**
**కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్**



కరీంనగర్, మే 11 ప్రజా జ్యోతి: ఎంఐఎం పార్టీని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో నిర్మాణ పరంగా, సంస్థాగతంగా మరింత రెట్టింపుగా బలోపేతం చేద్దామని కరీంనగర్ బల్దియా పై ఆకుపచ్చ జెండా ఎగురవేయడానికి యువకులు, ప్రజలు స్వచ్ఛందంగా కంకణం కట్టుకొని ముందుకు రావాలని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. ఎంఐఎం పార్టీ అధినేత భారీష్ రావు అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి నగరం లోని ముకరంపుర 52వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మాజీద్ హుస్సేన్ తో పాటు 50 మంది యువకులు, బొమ్మకల్ వార్డు సభ్యుడు కాంగ్రెస్ నాయకుడు వాజిద్ అలీ, మరొక నేత జలాల్ తోపాటు పలువురు, వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు ఎంఐఎం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికీ ఆకుపచ్చ కండువాలు కప్పి ఎంఐఎం లోకి సాదరంగా ఆహ్వానించారు నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా ఎంఐఎం పార్టీ ఏ రాజకీయ పార్టీతో పొత్తు పెట్టుకోకుండా 25 స్థానాల్లో పోటీ చేయబోతుందని కనీసం 20 స్థానాల్లో గెలిచి తాము సత్తా చాటుతామని సూత్రప్రాయంగా చెప్పారు. గడచిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు, ఓటములను నిర్ణయించే నిర్ణయాత్మక శక్తిగా ఎదిగిన ఎంఐఎం పార్టీ, రాబోయే రోజుల్లో అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీని నిర్మాణ పరంగా సంస్థగతంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా తమ అధినేత భారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు పని చేస్తుందని చెప్పారు. పార్టీలో చేరిన వారు టికెట్ ఆశించి రావద్దని పార్టీని బలోపేతం చేయడానికి నిర్మాణపరంగా సంస్థగతంగా బలోపేతం చేయడానికి కృషి చేయాలని పార్టీలో చేరినటువంటి నాయకులకు హితబోధ చేశారు గులామహమద్ హుస్సేన్. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ ఎంఐఎం పార్టీ నగర కమిటీ నాయకులు సయ్యద్ బర్కత్ అలీ, హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాదిరి యూసుఫ్, ఖమరుద్దీన్, ఆతిఫ్ ఆతిన, ఖాజా, ఇబ్రహీం, కార్పొరేటర్లు అఖిల్ ఫిరోజ్, షర్ఫుద్దీన్, నాయకులు అలీబాబా, అజర్, పార్టీలో చేరిన సలీముద్దీన్, జావీద్, ఆరిఫ్, బాబా, మేరాజ్, ఎక్బాల్ తోపాటు 50 మంది యువకులు ఉన్నారు .

# స్థానిక నాయకులు కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించండి

**మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**



సుల్తానాబాద్ మే 11 (ప్రజా జ్యోతి) ప్రజలను గ్యారంటీ హామీలతో నమ్మించి మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కి పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి శనివారం సుల్తానాబాద్ మండలం కనుకుల సుద్దాల గ్రామాలలో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కి మద్దతుగా పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ...గ్రామాల్లోని మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి కొప్పుల ఈశ్వర్ ను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను మోసం చేసి ఆరు గ్యారంటీల పేరు చెప్పి గద్దె నెక్కిన కాంగ్రెస్ పార్టీ కి పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు,బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను అధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు అనంతరం కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు...ఈ కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు,మాజీ సర్పంచ్ కాసర్ల అనంతరెడ్డి,మాజీ ఎంపీటీసీ మైలారం నారాయణ,గరిగంటి కుమార్ బాబు,కొండూరి వాసు, వడ్లకొండ ఎల్లస్వామి, కర్రే కుమారస్వామి, మీస శ్రీనివాస్,గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మ రాజేశం,చెట్టి అశోక్, శ్రీధర్ రెడ్డి, పసేడ్ల రమేష్, కాంపెల్లి రాజేశం, రాజు, మాచర్ల అశోక్,గరిగంటి కుమార్,రాజు, వివరంనేని శ్రీనివాస్ రావు, ఒజ్జ సంపత్, ఐలయ్య, ఒజ్జ శ్రీనివాస్,సదయ్య,శ్రీనివాస్, పోచాలు,శ్రీనివాస్ రావు ,సుధాకర్ రావు, సంపత్ రావు, రాజయ్య, శంకర్, అనిల్, గంగయ్య, సతీష్ శ్రీనివాస్,బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు తదితరులున్నారు.

# పేదవారికి అన్యాయం చేస్తే సహించేది లేదు

**- మంత్రి శ్రీధర్ బాబు**



మంథని, మే (ప్రజా జ్యోతి) : పేద ప్రజలకు అన్యాయం చేస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో పాల్గొన్న శ్రీధర్ బాబు మాట్లాడుతూఎన్నికల కోడ్ ముగియగానే అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదములు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలమైందన్నారు. బిఆర్ఎస్, బీజేపీ పార్టీ నాయకుల మోసపూరిత మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, రాహుల్ గాంధీ ఇచ్చిన పాంచ్ న్యాయలను అమలు చేసి తీరుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల అభివృద్ధి కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారనచేస్తున్నారన్నారు. ,ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి గడ్డం వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అన్ని అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# మతోన్మాద పార్టీ బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలి

**రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకట్ రెడ్డి**

జగిత్యాల రూరల్, మే 11, (ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రజానీకానికి ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చని మతోన్మాద బీజేపీ పార్టీకి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకట్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల కాలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా, వ్యవసాయ రంగాన్ని బడా కోర్పేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు పూనుకున్నదని విమర్శించారు. పంటల కొనుగోలు పథకానికి నిధులతో కోత పెట్టిందని, రైతుల ఆత్మహత్యలకు కారణమైన అప్పుల మాఫీకి పూనుకోలేదన్నారు. అప్పుల మాఫీకి పూనుకోలేదని, బడా కోర్పేట్ సంస్థలకు లక్షల కోట్ల మాఫీ చేశారని దుయ్యబట్టారు. రైతులకు కనీసం మద్దతు ధర ఇవ్వడంలో విఫలమయ్యారని, 2022 నాటికి రైతులు ఆదాయాన్ని రెట్టింపు చేస్తానన్న హామీని తుంగలో తొక్కిందన్నారు. భారతదేశంలో ఉన్న ఏ రంగాన్ని వదిలిపెట్టుకుండా ప్రతి రంగాన్ని కార్పొరేట్లకు దాసోహం చేసిందన్నారు. ఏటా కోటి ఉద్యోగుల పేరుతో నిరుద్యోగాన్ని పెంచి పోషించిందని, పన్నుల పేరుతో పేదలను ఇంకా నిరుపేదలుగా మార్చిన ఈ బీజేపీ ప్రభుత్వాన్ని యావత్ దేశం నుండి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు గర్వందుల రమేష్, సిరికొండ చంద్రయ్య, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు మల్యాల సురేష్, సిఐటియు నాయకులు రఫీ శ్రీనివాస్, గంగ విశ్వాతేజ, లక్ష్మి, బుదమ్మా తదితరులు పాల్గొన్నారు.

# బైక్ ర్యాలీ తో జోష్ పెంచిన కాంగ్రెస్ యువ నాయకుడు

**ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో ఓటర్లను ఆకర్షించేందుకు తనదైన శైలిలో కార్యకర్తలతో బైక్ ర్యాలీ**



హుజురాబాద్ / ప్రజా జ్యోతి : హుజురాబాద్, జమ్మికుంట పట్టణల లో ఐదు మండలాల నుండి వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలతో బైక్ ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ కార్యకర్త లో ఫుల్ జోష్ ను పెంచారు. యువ నాయకుడు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్. కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రాజేందర్ రావు గెలుపే లక్ష్యంగా ఐదు మండలాలలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలలో ఉత్సాహాన్ని నింపుతూ ప్రభుత్వం అండగా ఉందని తెలుపుతూ బై బై మోడీ.. బై బై బండి అంటూ తనదైన శైలిలో బైక్ ర్యాలీ చేశారు. హుజురాబాద్,నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ.. హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో బైక్ ర్యాలీ చేస్తూ. జమ్మికుంట వరకు చేరుకొని జమ్మికుంట పట్టణంలోని, మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డ్ లో బైక్ ర్యాలీ చేస్తూ ఫ్లైఓవర్ మీదుగా కొత్తపల్లి లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్ మాట్లాడుతూ...పేద బడుగు బలహీన వర్గాలను ఆదుకునే బాధ్యత కాంగ్రెస్ పార్టీదని, అధికారంలో రాకముందు ఇచ్చిన హామీలను అధికారం లోకి వచ్చిన వెంటనే ఐదు హామీలను నెరవేర్చడం జరిగిందన్నారు. ఎన్నికలు పూర్తి కాగానే తెల్ల రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు,కొత్త పింఛన్లు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. పేదల కోసం ప్రతి నియోజకవర్గంలో 2500 ఇందిరమ్మ ఇండ్లను నిర్మించడం జరుగుతుందని, రైతన్నల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని పూర్తి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్య స్థాపన కోసం భారత దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ ఉండడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త చేతి గుర్తుకు ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థి రాజేందర్రావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఏడు నియోజకవర్గాలలో హుజురాబాద్ నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీ వచ్చేలా మిగిలిన ఈ రెండు రోజులు కార్యకర్తలందరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు.

# అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం



జగిత్యాల టౌన్, మే 11 (ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణంలోని నేతాజీ కళాశాలలో ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సు చదివిన విద్యార్థులను వెలుగొండ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కాలేజీలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు రవిత్రిని 950 ఎంపీసీ సిఎస్ నందిని 931 జగదీష్ 904 రాహుల్ ఫస్ట్ ఇయర్లో 361 మార్కులు సాధించడంతో కళాశాల కరస్పాండెంట్ సింగం భాస్కర్, వెలిగొండ నారాయణరావు, ఎంపిటిసి ప్రముఖులు కలిసి జ్ఞాపకతో ఘనంగా సన్మానించినారు. వెలుగొండ హై స్కూల్ బుగ్గారం మండలంలో టాపర్గా నిలిచిన విద్యార్థులు అనూష 9.3 శృతి 9.3 విద్యార్థులకు సన్మానం చేసిన నేతాజీ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సింగం భాస్కర్, వి శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు.



## పోలీస్ బలగాల కవాతు

ఇల్లంతకుంట మే 11 (ప్రజా జ్యోతి) ఈ నెల 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంతో పాటు జవహరిపేట గ్రామాల్లో శనివారం కేంద్ర పోలీసు బలగాలు కవాతు నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, పోలీసులు భద్రత కల్పిస్తారని ప్రజల్లో ఆలోచన కల్పించే ఉద్దేశంతో కవాతు నిర్వహించినట్లు సిఐ సదన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ ఎల్ రాజు గౌడ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కు సర్వం సిద్ధం

- **పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
- **ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి**
- **పెద్దపల్లి ,రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ లలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్**
- **మంథని, మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్**
- **ఓటు హక్కు వినియోగించుకోనున్న 15 లక్షల 96 వేల మంది ఓటర్లు**
- **పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో 221 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు**
- **ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 5 మహిళా, 1 దివ్యాంగుల, 1 యూత్, 1 మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు**
- **పెద్దపల్లి జిల్లాలో 497 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, 131 పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాల ఏర్పాటు**



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) మే 11:భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నాల్గవ విడతలో పెద్దపల్లి లోక్ సభ స్థానానికి పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం చేశామని పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి మే 13న పెద్దపల్లి, రామగుండం, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు, మంథని, మంచిర్యాల , బెల్లంపల్లి, చెన్నూర్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగనున్నదని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ స్థానంలో మొత్తం 15 లక్షల 96 వేల 430 మంది ఓటర్లు, 1462 మంది సర్వీస్ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని అన్నారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో అత్యవసర సర్వీసుల కింద 1557 మంది ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని అన్నారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో ఓటర్లందరికి ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో 139 లోకేషన్ లలో 221 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను, 38 వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, ఇక్కడ ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో మొత్తం 497 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్,131 పోలింగ్ కేంద్రాలలో సిసి కేమేరాలు ఏర్పాటు చేశామని అన్నారు. మే 13న జరుగనున్న పోలింగ్ లో ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుంది

**10 ఏళ్ల బిజెపి పాలనలో దళితులపై అనేక దాడులు**
**రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించాలి**
**అంబేడ్కర్ సంఘాల జిల్లా అధ్యక్షులు కత్తెర దేవదాస్**



సిరిసిల్ల, మే 11, (ప్రజాజ్యోతి): బిజెపి పాలనలోనే దళితులపై అనేక అరచకాలు,ఆకృత్యాలు జరిగాయని అంబేడ్కర్ సంఘాల రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షులు కత్తెర దేవదాస్ అన్నారు. శనివారం సిరిసిల్లా ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో దేవదాస్ మాట్లాడుతూ ఈ 10 ఏళ్ల బిజెపి పాలనలో దేశంలో అనేక మారణ హోమాలు, అరచకాలు,ఆకృత్యాలు జరిగాయన్నారు. గుర్రంపై ఓ దళిత యువకుడు వెళ్ళాడని, అగ్రవర్ణాల వారు అతని దాడులు చేశారన్నారు. మణిపూర్ లో మానవీయ ఘటన జరిగిన నేటికి బిజెపి ప్రభుత్వం స్పందించలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో దేశంలో బిజెపి గెలిస్తే రాజ్యాంగం మార్చే ప్రమాదముందని పేర్కొన్నారు. జిల్లాలోని యువకులకు ఆలోచించాలని,లేనిపక్షంలో ప్రమాదం పోంచి ఉందని తెలిపారు.బిజెపికి 400 సీట్లు వస్తే హిందుత్వం వస్తుందని అంటున్నారని, అంతకు ముందు మన దేశంలో హిందుత్వం లేదా? అని ప్రశ్నించారు. బిఆర్ ఎస్ కూడ వారు చేసిన అభివృద్ధి గురించి చెప్పకుండా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామిలు గురించి మాట్లాడటం హాస్యస్పదమన్నారు. నిన్నటి రోజు మాజీ, సిఎం స్థాయి మరచి మాట్లాడటం భాదకరమన్నారు. జిల్లా ఉద్యమంలో ఉద్యమ కారులపై కేసులు పెట్టింది వారు కాదా అని ప్రశ్నించారు. సిరిసిల్లా బిఆర్ ఎస్ నాయకులు, అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారని, సిరిసిల్లాలో ఎ పాటి అభివృద్ధి జరిగిందో చూడాలంటే వర్షకాలంలో సిరిసిల్లా పాత బస్టాండ్ ను చూస్తే అర్థమౌతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తప్ప దళితులకు మనుగడలేదని, అందుకే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘం జిల్లా నాయకులు తుంగ శివరాజ్, కొట్టెపెల్లి సుధాకర్, నేదూరి లక్ష్మణ్, ఆకునూరి బాలకిషన్, గొల్లపల్లి పర్శరాములు, గడ్డం కిరణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పార్లమెంట్ ఎన్నికలు పూర్తి చేస్తాం

**అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులను సక్రమంగా నిర్వర్తించాలి**
**ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి**
**జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**




జగిత్యాల క్రైమ్, మే 11 (ప్రజాజ్యోతి) : జగిత్యాల జిల్లాలో స్వేచ్ఛయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా జిల్లాకు వచ్చిన పోలీస్ అధికారులు, సిబ్బందితో జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన బ్రీఫింగ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎన్నికల విధులకు వచ్చిన సెంట్రల్ ఆర్మ్డ్ ఫోర్స్, వివిధ రాష్ట్రాలకు చెందిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎన్నికల ప్రాముఖ్యతను వివరిస్తూ ఎన్నికల విధులు ఏ విధంగా పకడ్బందీగా నిర్వహించాలని, సిబ్బంది చేయవలసిన, చేయకూడని విధుల గురించి జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాన్ని ఎట్టి పరిస్థితులలోనూ వదిలి వెళ్లరాదన్నారు. ఓటు హక్కును వినియోగించుకోవడానికి వచ్చిన వారితో మర్యాదపూర్వకంగా ఉండాలని, అనవసర విషయాలు చర్చించవద్దన్నారు. పోలింగ్ జరుగుతున్న సమయంలో పోలింగ్ ప్రశాంత వాతావరణానికి భంగం కలిగే ఏ చిన్న సంఘటన ఎదురైన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఓటర్లు ఎవ్వరూ కూడా సెల్ ఫోన్లు, మందుగుండు సామాగ్రి, ఇంక్ బాటిల్స్, వాటర్ బాటిల్స్, పోలింగ్ బూత్ లోనికి తీసుకువెళ్లరాదని, సెల్ఫీలు దిగడం నిషేదం అన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత ఉన్నతాధికారులు ఆదేశాలు లేనిదే ఎవ్వరూ కూడా తమ విధుల నుండి వెళ్లరాదన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. భారత ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన నియమాలను పక్కగా అమలు చేస్తామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగటానికి ఆస్కారం ఉన్నా వెంటనే సంబంధిత ఎస్ హెచ్ఓలకు, రూట్ మొబైల్ అధికారికి సమాచారం అందించాలన్నారు. ఎట్టి పరిస్తుతుల్లోనూ పోలింగ్ అధికారి అనుమతి లేనిది పోలింగ్ స్టేషన్ లోనికి వెళ్లారాదని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీలు వినోద్ కుమార్, భీంరావ్, ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, డీఎస్పీలు రవీంద్ర కుమార్, రఘు చందర్, ఉమామహేశ్వర రావు, రంగారెడ్డి, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, నాగేశ్వర రావు, వేణుగోపాల్, ఆరిఫ్ అలీ ఖాన్ , రవి, రామ్ నరసింహారెడ్డి, సురేష్, నవీన్, ఆర్ఐలు వేణు, రామకృష్ణ, జానిమియా, ఎస్ఐలు పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేందర్ రావుకు మద్దతుగా న్యాయవాదుల బైక్ ర్యాలీ

సిరిసిల్ల టౌన్: మే 11(ప్రజా జ్యోతి) టీపీసీసీ లీగల్ హ్యూమన్ రైట్స్&ఆర్.టి.ఐ డిపార్ట్మెంట్ స్టేట్ కన్వీనర్ బుర్ర రవితేజ గౌడ్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కు మద్దతుగా సిరిసిల్ల పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో బార్ అసోసియేషన్ సభ్యులు ఇందులో పాల్గొన్నారు. చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆదేశాల మేరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో దాదాపు 50మంది అద్వకేట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుర్ర రవితేజ గౌడ్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రద్దుచేసి కొత్త రాజ్యాంగాన్ని లిఖిద్దామని కుట్ర చేస్తున్నారని, ప్రజాస్వామ్య వాదులందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాజేందర్ రావు ని గెలిపించి, రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రిని చేద్దామని పిలుపునిచ్చారు. అద్వకేట్ వేణుగోపాల్, కృష్ణ లతో పాటు బైక్ ర్యాలీ విజయవంతం చేయడంలో కృషి చేసిన కార్యక్రమ నిర్వాహకులు వెంకట్ రెడ్డి,వివేక్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ షారుఖ్, రాగుల కర్ణాకర్, వెంకట్ రెడ్డి, భాను ప్రకాష్, ప్రశాంత్, నరేష్, బాబు, రాజేష్, , దేవరాజు, భగవాన్ , శేఖర్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించండి

**తెలంగాణ జన సమితి**
**జగిత్యాల జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి**

జగిత్యాల ప్రతినిధి, మే 11 (ప్రజాజ్యోతి) : ప్రస్తుతం జరుగనున్న పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే అధిక మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఓటర్లకు పిలుపు నిచ్చారు. శనివారం ఆయన జగిత్యాలలో విలేఖరులతో మాట్లాడారు. ఉద్యమాల రథ సారథి ప్రొఫెసర్ కోదండరాం స్థాపించిన తెలంగాణ జన సమితి కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటించడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రొఫెసర్ కోదండరాం సారథ్యంలో కృషి చేయడం జరిగిందన్నారు. ప్రజలు కోరుకున్న ప్రకారం తెలంగాణలో ప్రభుత్వ మార్పు సాధించామని, నేడు దేశంలో కూడా పాలన, పాలకుల మార్పును దేశ ప్రజలు కోరుకుంటున్నారని ఆయన సూచించారు. నిజామాబాద్ పార్లమెంటు సభ్యులుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన సీనియర్ నాయకులు టీ.జీవన్ రెడ్డి, పెద్దపల్లి అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణలతో పాటు రాష్ట్రంలోని మిగతా పార్లమెంటు స్థానాల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. గత పదేండ్ల నరేంద్ర మోడీ పాలనలో నిత్యావసర సరుకులను కూడా వదిలి పెట్టకుండా దాదాపు ప్రతి దానిపై జీఎస్టీ పేరుతో



దేశ ప్రజలను దోచుకోవడం జరుగుతుందన్నారు. దేశ సంపదను సంపన్నుల పాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బీఎస్ఎన్ఎల్ నెట్ వర్క్ ను కూడా నిర్వీర్యం చేస్తూ, బహుళజాతి ప్రైవేట్ కంపెనీలకు టెలికం వ్యవస్థను తాకట్టు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని, విద్య – వైద్యంలను కూడా ప్రైవేట్ కార్పొరేట్ల పాలు చేశారని ఆరోపించారు. బ్యాంకుల్లో లక్షలాది కోట్ల రూపాయలు అప్పు తీసుకుని విదేశాలకు పారిపోయిన సంపన్నులకు అప్పులు మాఫీ చేసిన నరేంద్ర మోడీ దేశంలోని పేద ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గానీ, దేశంలో గానీ అనేక కుంభ కోణాలు, అవినీతి అక్రమాలు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రజలు కండ్లు తెరచి దేశంలోని నరేంద్ర మోడీ పాలనను మార్చేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే భారీ మెజారిటీ తో గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించక పోతే మనకు మనమే కష్టాలు కొని తెచ్చుకున్న వాళ్ళం అవుతామని చుక్క గంగారెడ్డి పేర్కొన్నారు. నిజామాబాద్ ఎంపీగా టీ.జీవన్ రెడ్డి, పెద్దపల్లి ఎంపిగా గడ్డం వంశీకృష్ణలను ఆయా పార్లమెంటుల పరిధి ఓటర్లు అధిక మెజార్టీతో గెలిపిస్తున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



## రాజ్యాంగ వ్యతిరేకులకు ఓట్ల ద్వారానే తగిన గుణపాఠం చెప్పాలి

**ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డా., పేట భాస్కర్**

కోరుట్ల టౌన్, మే 11 ( ప్రజాజ్యోతి) భారత రాజ్యాంగాన్ని సమూలంగా నిర్వీర్యం చేయాలని చూస్తున్న రాజ్యాంగ వ్యతిరేకులకు ఈ ఎన్నికల్లో ఓట్ల ద్వారానే తగిన గుణపాఠం చెప్పాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు,కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పేట భాస్కర్ ప్రజలను కోరారు.శనివారం కోరుట్లలో చివరి రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా 16 వ, 3వ వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి ని నిజామాబాద్ ఎం పి గా గెలిపించాలని కోరుతూ పేట భాస్కర్ వార్డు కౌన్సిలర్లు నాయకులతో కలిసి విస్తృత ప్రచారం చేశారు ఈసందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ మహానీయుడు బాబు సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ గారు తన జీవితాన్ని పణంగా పెట్టి దేశ ప్రతిష్టను పెంచేలా సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగా దేశ పౌరులందరికి సమాంతర ఫలాలు అందేలా ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా రచించిన భారత రాజ్యాంగాన్ని బిజెపి పాలకులు దేశంలో మళ్ళీ మేము గెలిస్తే రాజ్యాంగాన్ని తీసివేస్తామని ఓపెన్గా ప్రకటిస్తుంటే ప్రజలుగా ఈ దేశ పౌరులుగా అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన ఓటు ద్వారానే వారిని ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని పేట భాస్కర్ ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ ప్రచారంలో కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీ నారాయణ, మాజీ కౌన్సిలర్ చిట్యాల లక్ష్మణ్,మైనారిటీ వింగ్ రాష్ట్ర కార్యదర్శి ఎ ఆర్ అక్బర్,నాయకులు శనిగారపు రాజేష్, కందుకూరు అశోక్, చిట్యాల సంతోష్, జావిద్, హుస్సేన్, షేక్ ముఖీమ్,సిరాజ్, రహీమ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్ రావుకు మద్దతుగా న్యాయవాదుల బైక్ ర్యాలీ




సిరిసిల్ల, మే 11, (ప్రజాజ్యోతి): టీపీసీసీ లీగల్ హ్యూమన్ రైట్స్, ఆర్టిఐ డిపార్ట్మెంట్ స్టేట్ కన్వీనర్ బుర్ర రవితేజ గౌడ్ ఆద్వర్యంలో న్యాయవాదులు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకి మద్దతుగా సిరిసిల్ల పట్టణంలో శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో బార్ అసోసియేషన్ సభ్యులు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుర్ర రవితేజ గౌడ్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రద్దుచేసి కొత్త రాజ్యాంగాన్ని లిఖిద్దామని కుట్ర చేస్తున్నారని, ప్రజాస్వామ్య వాదులందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాజేందర్ రావుని గెలిపించి, రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రిని చేద్దామని పిలుపునిచ్చారు. అద్వకేట్ వేణుగోపాల్, కృష్ణలతో పాటు బైక్ ర్యాలీ విజయవంతం చేయడంలో కృషి చేసిన కార్యక్రమ నిర్వాహకులు వెంకట్ రెడ్డి, వివేక్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ షారుఖ్, భాను ప్రకాష్, ప్రశాంత్, నరేష్, బాబు, రాజేష్, , దేవరాజు, భగవాన్ , శేఖర్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకే మా మద్దతు...

**అంబేద్కర్ సంఘాల జిల్లా అధ్యక్షుడు కొత్త దేవదాస్**

సిరిసిల్ల టౌన్: మే 11(ప్రజా జ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘాల సీనియర్ నేత కత్తెర దేవదాసు మాట్లాడుతూ.. ఈసారి పార్లమెంటు ఎన్నికల్లో అంబేద్కర్ సంఘాల మద్దతు కాంగ్రెస్ పార్టీకి ఉంటుందని తెలిపారు. బిజెపి వల్ల బడుగు బలహీన వర్గాలకు ప్రమాదం పొంచి ఉంది అని ,గడిచిన 10 సంలో కేంద్రం లో ఉన్న బిజెపి వల్ల చాలా చోట్ల దళితులపై అన్యాయాలు జరిగాయని ఈ సందర్భంగా వారు తెలిపారు. బీ. ఆర్.ఎస్ పై విమర్శలు బిఆర్ఎస్ పై




మాట్లాడుతూ గడిచిన 10సం లో తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ దళితులపై అనేక ఆకృత్యాలకు పాల్పడిందని చాలా చోట్ల దళితుల భూములు లాక్కింది అని అన్నారు. నిన్న జరిగిన కేసీఆర్ సభలో జిల్లా గురించి మాజీ ముఖ్యమంత్రి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. జిల్లా గురించి కొట్లాడిన తమలాంటి వారి పై చాలా కేసులు అయ్యాయని జిల్లా వద్దన్న బీ. ఆర్ .ఎస్ నేతలు ఈరోజు జిల్లా గురించి మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని జిల్లా ఉద్యమకారులపై లాఠీ చార్జ్ చేపించిన ఘనత కేటీఆర్ దే అని అన్నారు. కొంతమంది దళిత యువ నేతలు బిజెపి పక్షాన ఉన్నారని దళితులకు బిజెపి ఏం చేసిందో వారు అర్థం చేసుకొని ఇకనైనా దళితులపక్ష పోరాడే కాంగ్రెస్ వైపు నిలబడాలని ఈ సందర్భగా సూచించారు.ఈ కార్యక్రమంలో నేదురు లక్ష్మణ్, తుంగ శివరాజ్,కొత్తపల్లి సుధాకర్, గడ్డం కిరణ్, ఆకునూరి బాలకిషన్, గొల్లపల్లి పరశురాం, ప్రభాకర్, వేణు,నగునూరి అభిలాష్,పండుగ సురేష్,బొడ్డు రాజు,తదితరులు పాల్గొన్నారు

## పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు



ముత్తారం, మే11 (ప్రజా జ్యోతి) : మండల కేంద్రంలో మరియు కేసనపల్లి గ్రామాలలో ఉపాధి హామీ కూలీలకు, ప్రజలకు పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్ మోహన్ రవు కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కూలీలకు రోజుకు 400 రూపాయలకు పెంపు,ఎన్నికలు కోడ్ తరువాత 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేయడం జరుగుతుందనీ అన్నారు. సోనియా గాంధీ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా 5 న్యాయ గ్యారంటీలను ప్రవేశపెట్టడం జరిగిందని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పంటకు కనీస మద్దతు ధర, ప్రతి పేద కుటుంబ మహిళకు ఏటా 1 లక్ష రూపాయలు,ఆరోగ్య బీమా 25 లక్షలు,యువతకు 30 లక్షల ఉద్యోగలు కలిపించడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్, కోల విజయ్ సీనియర్ నాయకులు బుచ్చం రావు, మాజీ సర్పంచ్ డాక్టర్ శంకర్ డాక్టర్ చారి, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 16 వార్డులో జీవన్ రెడ్డి గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం

కోరుట్ల టౌన్, మే 11 ( ప్రజాజ్యోతి ): కోరుట్ల పట్టణంలోని 16వ వార్డులో వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి , జగిత్యాల జిల్లా ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు సదుల వినయ్, మాజీ కౌన్సిలర్ ఖయ్యూం ,కాంగ్రెస్ నాయకుడు అజర్ ల ఆధ్వర్యంలో శనివారం వార్డులోని ప్రతి గడపగడపకు తిరుగుతూ జీవన్ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం 10 సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. పేద ప్రజలను మరింత పేదవారీగా చేశారు. అంబానీ ఆదానిలను అందలమెక్కించారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా దేశం బాగుండాలన్న ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వారు కోరారు. నిజామాబాదు నుండి జీవన్ రెడ్డి అత్యధిక మెజార్టీతో



గెలిపిస్తే నిజామాబాద్ పార్లమెంటు తో పాటు రాష్ట్రంలో కూడా అభివృద్ధి కోసం జీవన్ రెడ్డి కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బలిజ శివప్రసాద్, దామ కొండయ్య, చిట్యాల సందీప్ , సఫాన్ అక్తార్ ,రఫీ ,కిజర్ ,జునేద్, రాఫె, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారం మండలంలో బిఆర్ఎస్ నాయకుల బైకు ర్యాలీ

**కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి.. మండల బిఆర్ఎస్ నాయకులు**



ముత్తారం మే ,11 (ప్రజా జ్యోతి): శనివారం రోజు మండలంలో జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు ముత్తారం టౌన్లో, ఓడేడు గ్రామాలలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోతి పెద్ది కిషన్ రెడ్డి, వైస్ ఎంపీపీ రవీందర్రావు ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల పక్షాన కొట్లాడి వాగ్దానాలు నెరవేరాలి సంక్షేమ పథకాలను సాధించాలి అంటే పార్లమెంటులో ప్రజల గొంతుకై ప్రజాపక్షాన మాట్లాడే వ్యక్తి ఉండాలి కనుక కొప్పుల ఈశ్వర్ అన్నను భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని ఓటర్లకు తెలిపారు. పేదలకు నిత్యం అండగా ఉండి మాట్లాడే వ్యక్తి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు అలువోజు రవీందర్ చారి, మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ గౌడ్ బేధ సంపత్,చల్ల రాజేందర్,చల్ల సమ్మయ్య, ఆల్గాం సారయ్య రాగుల రవీందర్, రాగుల రాజేశం, ఓడేదు గ్రామ శాఖ అధ్యక్షులు నరేడ్ల రమేష్, మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ గౌడ్ నరేడ్ల రమేష్, మాజీ ఉపసర్పంచ్ రమేష్ మాజీ వార్డు సభ్యుడు దాసరి దామోదర్, నరెడ్ల సంపత్, సాయి, నరేడ్ల రాజయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాకా మనవడిని వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించండి

**మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గజ భీమ్కర్ జగన్**



సుల్తానాబాద్, 11( ప్రజా జ్యోతి): ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాక మనవడు గడ్డం వంశీకృష్ణ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. శుక్రవారం విలేకరులతో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని గతంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. పెద్దపల్లి పార్లమెంటు అభివృద్ధి చెందాలంటే గడ్డం వంశీకృష్ణ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని జగన్ ప్రజలకు సూచించారు. శ్రీమతి ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో ప్రధానిగా రాహుల్ గాంధీ విజయం సాధిస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ ప్రజా పాలనకు ఓటేద్దాం.. ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం

**వెలిచాల రాజేందర్ కు మద్దతుగా విద్యార్థి, ప్రజా ప్రజాసంఘాల ప్రచారం**



వేములవాడ, మే 11, (ప్రజాజ్యోతి): వేములవాడ అర్బన్ మండలంలోని చీర్లవంచ, చంద్రగిరి, అగ్రహారం, కొడముంజా గ్రామాలలో వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో విద్యార్థి సంఘాలు కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుకి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. బహుజన సేన ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు జింక శ్రీధర్, భీమ్ ఆర్మీ అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్, లంబాడీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బానోత్ నరేష్, విద్య, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలకు పెద్దపీఠం వేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో భాగస్వామ్యులు కావాలని కోరారు. నాణ్యమైన విద్య, నిరుద్యోగుల సమస్యల పరిష్కారించే విద్యావంతుడు మన కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ అని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వనపర్తి దేవరాజ్, బోనాల రమేష్, కురుమ రవీందర్, మారం రాములు, రాగుల ప్రశాంత్, సందెల శ్యామ్ మరియు గ్రామాల సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమ, నిబంధనలు అనుసరించాలి

**ఎన్నికల ప్రచార సమయం ముగిసినందున ప్రచారం చేపట్టరాదు**

**వేములవాడ డిఎస్పీ నాగేంద్ర చారి**



వేములవాడ, మే 11, (ప్రజా జ్యోతి): మే.11 సాయంత్రం 5 గంటల వరకు ప్రచారం సమయం ముగుస్తుందన వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో ఎవరైనా సరే ప్రచారం చేస్తే ఎన్నికల నిబంధనల మేరకు కేసులు నమోదు చేస్తామని వేములవాడ డిఎస్పీ నాగేంద్ర చారి హెచ్చరించారు.సాయంత్రం 5 గంటల తరువాత ప్రచారం నిర్వహించే ఎన్నికల ప్రచారాల వాహనాలను సీజ్ చేస్తాం అన్నారు. అలాగే మైక్ ల ద్వారా ప్రచారం చేయరాదని, ఎవరు కూడా ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా పలాన వ్యక్తికి ఓటు వేయాలని ఒత్తిడి తేవద్దన్నారు. అలాగే ఎలాంటి ప్రలోభాలకు గురి చేసిన,ఎవరైనా ఇబ్బంది కల్గిస్తున్నారని చెబితే చట్ట పరంగా నాన్ బెయిల్ కేసులు నమోదు చేస్తాం అన్నారు. ఎన్నికల నిబంధనలు కఠిన తరంగా ఉంటాయి ప్రతి ఒక్కరూ గమనించాలని, నిబంధన ఉల్లగిస్తే తర్వాత తీవ్రంగా బాధపడాల్సి వస్తుందన్నారు. ఎవరికి వచ్చిన వ్యక్తులకు స్వేచ్ఛగా ఓటు వేసుకోవచ్చన్నారు.ఎవరి గ్రామాల్లో వారే ఉండాలని,బయటి వ్యక్తులు గ్రామాలను వీడాలన్నారు.గతంలో నిబంధనలను అతిక్రమించిన వారు ఇప్పటికీ ఇబ్బందులు పడుతున్నారని,మీరు ఆ తప్పు చెయ్యొద్దన్నారు.

## పలు దుకాణాలలో కాంగ్రెస్ పార్టీ నాయకుల విస్తృత స్థాయి ప్రచారం



మెట్ పల్లి ప్రతినిధి మే 11 ( ప్రజా జ్యోతి) : నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టి. జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని శనివారం మెట్ పల్లి పట్టణం లోని పలు దుకాణాల్లో కాంగ్రెస్ నాయకులు విస్తృతస్థాయి ప్రచారాన్ని నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ బెజ్జరపు శ్రీనివాస్,రాష్ట్ర కాంగ్రెస్ కన్వీనర్ మైనార్టీ డిపార్ట్మెంట్ అడ్వకేట్ అబ్దుల్ హఫీస్, మెట్ ప ల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇల్లెందుల రాజు, మెట్ పల్లి పట్టణ కార్యదర్శి కంబ సురేష్ లు టీ జీవన్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని పలు షాపులో యజమానులను ఈ సందర్భంగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జబ్బర్ , పొట్ట ప్రేమ్ కుమార్, ఆరిఫ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తనయుడు పట్టించుకోక, మనస్థాపంతో వృద్ధురాలు ఆత్మహత్య

**కేసు నమోదు చేసిన పోలీసులు**



కొనరావుపేట మే 11 (ప్రజా జ్యోతి): కన్న కొడుకు తన ఆలన పాలన చూసుకోవడం లేదని తీవ్ర మనస్థాపం చెందిన వృద్ధురాలు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వంగాల మణెమ్మ భర్త మురారి చనిపోవడంతో ఒంటరిగా జీవిస్తుంది. తన కన్న కొడుకు వంగళ వెంకటేష్ తనను పట్టించుకోవడంలేదని, అలనా పాలన చూసుకోవడం లేదని, అనారోగ్య కారణాల చేత తీవ్ర మనస్తాపం చెంది శనివారం ఉదయం ఇంట్లో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని వంగల మణెమ్మ కూతురు సనుగుల భూలక్ష్మి తన తమ్మునిపై పోలీసులకు ఫిర్యాదు చేయగా కోనరావుపేట ఎస్ఐ ఆంజనేయులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఓ ప్రకటనలో తెలిపారు.

# అవినీతిని ప్రశ్నించే ధైర్యం లేనప్పుడు.. చాటుగా నైనా శిక్షించు

**ప్రముఖ రాజకీయ విశ్లేషకులు మహమ్మద్ అంకూస్**



జమ్మికుంట,మే11 (ప్రజా జ్యోతి ): నేటి సమాజంలో అవినీతిని సూటిగా ప్రశ్నించే ధైర్యం లేనప్పుడు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ద్వారా చాటుగా నైనా అవినీతి రాజకీయ నాయకులను శిక్షించే అధికారం మనకు కల్పించబడిందని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు మహమ్మద్ అంకూస్ అన్నారు.. మే 13న జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో ప్రతి ఒక్క పౌరుడు తన విధిగా భావించి ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటింగ్ రోజు సెలవు దొరికిందని ఓటు వేయకుండా ఇంట్లో ఉంటే రేపు మనం నాయకులను ప్రశ్నించే అధికారం కోల్పోవడం జరుగుతుందని అన్నారు. ఓటు వేయకపోవడం అంటే లొంగి ఉండడమే అన్నట్టు, ఓటు హక్కు వినియోగించుకోకపోతే మనం సమాజంలో లెక్కలోకి రాకుండా పోతాం. మార్పు అనేది మన నుండే ప్రారంభం కావాలి మార్పు రావాలి అంటే మనం విధిగా ఓటు హక్కు వినియోగించుకొని మనకు మేలు చేసే ప్రభుత్వాలను ఎన్నుకోవాలి. మంచి నాయకుడిని ఎన్నుకునేందుకు తెలివిగా సిద్ధమైతే తప్ప ప్రజాస్వామ్యం విజయవంతం కాదు. అబ్రహం లింకన్ చెప్పినట్లు బుల్లెట్ కంటే బ్యాలెట్ బలమైనది దీనిని గ్రహించి మన ఓటు హక్కును విధిగా వినియోగించుకొని సమ సమాజ స్థాపనకు ప్రతి ఒక్క పౌరుడు కృషి చేయాల్సినటువంటి బాధ్యత మనపై ఉన్నది. మగవాళ్లు లిక్కర్ కు ఆశపడితే, ఆడవాళ్లు కుక్కర్ కు ఆశపడితే చివరికి మనకు నిక్కర్ లేకుండా చేస్తారు...ఓటు వేసే ముందు మన పిల్లల భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది అని గ్రహించాలని ప్రజలను కోరారు. ఎన్నికల్లో ఓటు వినియోగించుకొని వారు మరణించిన వాడితో సమానం అని ప్రజలారా ఓటు హక్కును విధిగా వినియోగించుకొని భావితరాలకు ఆదర్శంగా నిలవాలని కోరుచున్నాము.

# మాజీ సర్పంచుల సమావేశం



వేములవాడ, మే 11, (ప్రజాజ్యోతి): తెలంగాణ మాజీ సర్పంచ్ ల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ అధ్వర్యంలో స్థానిక వేములవాడ కేంద్రంలో మాజీ సర్పంచుల సమావేశం ఏర్పాటు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులకు గౌరవ పెన్షన్ ఇస్తామని, స్ తమ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని, అందుకు మాజీ సర్పంచులందరు కలిసి రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం బీఆర్ఎస్ మాజీ సర్పంచులను విస్మరించిందని, కాబట్టి మమ్ములను గుర్తించి మా డిమాండ్లను కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చినందున తమ సంపూర్ణ మద్దతు తెలపడం జరిగిందన్నారు. తదనంతరం ఎప్పుడు పార్లమెంటు ఎన్నికలు రావడం అందుకు రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీలు సమావేశం ఏర్పాటు చేసుకొని పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను మాజీ సర్పంచ్ లు అందరు రాష్ట్ర వ్యాప్తంగా గెలిపించుకోవాలని సమావేశం తీర్మానం చేస్తూ పిలుపు నిస్తున్నం కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచల రాజేందర్ రావు ను నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి తటిపర్తి జీవన్ రెడ్డి మెదక్ ఎంపీ నీలం మధు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ లను మరియు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను తెలంగాణా రాష్ట్ర ములో వున్న మాజీ సర్పంచ్ లుఅందరు కలిసి కట్టుగా పనిచేసి, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని తెలంగాణా రాష్ట్ర మాజీ సర్పంచ్ లు సంగం రాష్ట్ర కమిటీ ద్వారా పిలుపునిస్తున్నామన్నారు. ఈ సమావేశములో రాష్ట్ర అధ్యక్షుడు బొడ్డు దేవయ్య, రాష్ట్ర గౌరవ సలహాదారులు మాజీ జెడ్పీటీసీ పులి లక్ష్మీపతి గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరెడ్డీ మల్లారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి శంపునూరి మల్లేశం గౌడ్, రాష్ట్ర కార్యదర్శి బుర్ర మల్లేశం గౌడ్, జిల్లా కార్యదర్శి ఎరెల్లి నారాయణ, వేములవాడ మండల అధ్యక్షులు దొంతి మల్లారెడ్డి, చిలుక బాబు, బూరుగు మోహన్, చంటి యేసు దాసు, బూరుగు మోహన్, ఈ సంపల్లీ కష్యయ్య, గొర్రె రాజవ్వ, పోచయ్య, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.



## బండి సంజయ్ కి మద్దతుగా భారీ బైక్ ర్యాలీ

వేములవాడ, మే 11, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలో శనివారం కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కి మద్దతుగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాషాయ జెండాలతో పురవీధులగుండా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో బండి సంజయ్ ని కరీంనగర్ పార్లమెంటు సభ్యుడిగా భారీ మెజారిటీతో గెలిపించాలని నినాదాలు చేశారు.

# బడుగు బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్



**దళితులకు మూడు ఎకరాలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే**

**కాంగ్రెస్ తోనే దళితుల అభివృద్ధి**

**సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి**

సిరిసిల్ల, మే 11, (ప్రజాజ్యోతి): పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా సిరిసిల్ల పట్టణంలోని సుభాష్ నగర్ లో శనివారం నియోజకవర్గ ఇంచార్జ్ కెకె మహేందర్ రెడ్డి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడూతూ ఆరు గ్యారంటీలు కాంగ్రెస్ తోనే అమలని, కాంగ్రెస్ తోనే దళితుల అభివృద్ధని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు. గత బిఆర్ ఏస్ ప్రభుత్వం అభివృద్ధి పేరు చెప్పి, ఇందిరమ్మ !దళితులకిచ్చిన భూములను లాక్కున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అంటేనే ప్రజల పార్టని, కాంగ్రెస్ పాలనలోనే దళితుల అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటిలు తప్పక నెరవేరుస్తామని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేరాల శ్రీనివాస్, కందికట్ల సదానందం, ఎస్కే మోసిన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రచారం చివరి రోజున కాంగ్రెస్ గెలుపు కోసం జోరుగా ప్రచారం

**నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ నాయకత్వం లో ప్రచారం**



జమ్మికుంట,మే11( ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కరీంనగర్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలిపే లక్ష్యంగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశానుసారం ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో ప్రచారం చివరి రోజున గడపగడపకు ప్రచారం చేశారు..ఈ ప్రచారం లో 228 బూత్ ఇంచార్జ్ కురిమిండ్ల చిరంజీవి ఆధ్వర్యంలో ఓటర్లను కలుస్తూ కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ లలో అమలు చేసిన పథకాలు గడపగడపకు తీసుకెళ్తు ప్రచారం చేశారు... తెలంగాణలో ప్రతి నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ అందించే అన్ని పథకాలు ఫలాలు రావాలంటే రాష్ట్రం తో పాటు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ ని ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా తెలిపారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ నెరేళ్ల కుమార స్వామి, మాజీ సర్పంచ్ బుర్ర రమేష్,మామిడి రాజు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యం గా ప్రచారంలో దూసుకెళ్తున్న హస్తం

**మండల్ కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు అజ్గర్ పాషా**

జమ్మికుంట,మే11 (ప్రజా జ్యోతి ):ఇల్లందకుంట మండలోని సిరిసేడు గ్రామంలో శనివారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా మండల్ కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు అజ్గర్ పాషా ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.. ప్రచారం చేస్తూ హస్తం గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, పేదల కోసం 6 గ్యారంటీలు తీసుకువచ్చి సంక్షేమ పథకాలు అందిస్తూ బీదరికాన్ని పారద్రోలే లక్ష్యంతో పని చేస్తున్నారని, మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ



బలపరిచిన అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు హస్తం గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరారు..ఈ కార్యక్రమంలో భోగం శ్యామ్, బొమ్మిడి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రంలో బిజెపి గెలవాలి నరేంద్ర మోడీ మళ్ళీ ప్రధానమంత్రి కావాలి

**మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు.. మాజీ సింగిల్ విండో డైరెక్టర్ నాగినేని జగదీశ్వరరావు ఆధ్వర్యంలో**

ముత్తారం మే ,11 (ప్రజా జ్యోతి): శనివారం రోజు మండలంలో పార్లమెంట్ ఎన్నికలలో మరోసారి మోడీ బిజెపి పార్టీ గెలవాలని ప్రభుత్వం రావాలని, పెద్దపల్లి ఎంపీ గా గోమాస శ్రీనివాస్ గెలవాలని ఒడేడ్ మల్లికార్జున స్వామి గుడిలో బిజెపి కార్యకర్తలు హనుమాన్ స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్‌విండో డైరెక్టర్ నాగినేని జగదీశ్వరరావు, బీజేవైఎం రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి హరీశ్‌రావు, బీజేపీ ఓడేడు అధ్యక్షుడు దాసరి ప్రశాంత్‌గౌడ్, సీనియర్ నాయకుడు ఒగుల వేన కుమార్, రాజేష్‌గౌడ్, నరెడ్ల శివ, మారేడు గుండా రాజ్ కుమార్, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ లో చేరిన కోరుట్ల కోరుట్ల సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు



కోరుట్ల టౌన్, మే 11 ( ప్రజాజ్యోతి ) కోరుట్ల పట్టణానికి చెందిన కోరుట్ల సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. జువ్వాడి నర్సింగ్ రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.తనను పార్టీలోకి ఆహ్వానించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

## మద్యం విక్రయాలు జరిపితే దుకాణాలపై చర్యలు తీసుకుంటాం

**ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్**



సుల్తానాబాద్ మే 11 (ప్రజా జ్యోతి) ఎన్నికల ప్రచారం నేటితో ముగుస్తుండడంతో ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు నాయకులు మద్యం పంచకుండా ఉండేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నామని ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్ తెలియజేశారు శనివారం సాయంత్రం 5 గంటల నుండి సోమవారం సాయంత్రం 6 గంటల వరకి మద్యం విక్రయాలను నిషేధిస్తున్నట్లు తెలిపారు.నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరిపితే మద్యం దుకాణాలపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటున్నారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై చిరంజీవి తో పాటు సిబ్బంది పాల్గొన్నారు

# ఇక 48 గంటలు సైలెన్స్..!!

**జిల్లాలో ముగిసిన పార్లమెంట్ ఎన్నికల ప్రచార పర్వం**
**నెల రోజులుగా ప్రచారంలో అభ్యర్థులు, పార్టీ ప్రతినిధులు**
**ఇక రెండు రోజులు కార్యకర్తల వంతు**
**జిల్లాలో ఎన్నికలు ముగిసే వరకు 144 సెక్షన్ అమలు**





జగిత్యాల ప్రతినిధి, మే 11 (ప్రజాజ్యోతి) : సుమారు గత నెల రోజులుగా పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జరుగుతున్న ప్రచార ఘట్టం శనివారం సాయంత్రంతో ముగిసింది. శనివారం సాయంత్రం 5 గంటల నుండి ఎన్నికల ప్రచార మైకులు మూగబోయాయి. పోలింగ్ కు కొన్ని గంటల సమయం మాత్రమే మిగిలి ఉండటంతో అన్ని రాజకీయ పార్టీలు బైక్ ర్యాలీలు, పాదయాత్రలతో హోరెత్తించాయి. జిల్లాలోని అన్ని పట్టణాలు గ్రామాల్లో ప్రచారం చేపట్టి ఓట్లు అభ్యర్థించాయి. మరి కొన్ని గంటలలో జరగనున్న ఎన్నికలు జిల్లాలో బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ లకు ప్రతిష్టాత్మకంగా మారాయి. సిట్టింగ్ స్థానం నిలబెట్టుకోవడానికి ఓ వైపు బీజేపీ ఆరాట పడుతుండగా మరోవైపు ఆయా నిజామాబాద్ పార్లమెంటరీ స్థానాన్ని తమ ఖాతాలో వేసుకునేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ లు విశ్వ ప్రయత్నం చేస్తున్నాయి. ఇందులో భాగంగా బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ అగ్ర నాయకులు ఇటీవల జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో ప్రచారంలో భాగంగా రోడ్ షోలు, పాదయాత్రలు చేసి తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తరపున సీఎం రేవంత్ రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు, బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డికి మద్దతుగా మాజీ సీఎం కేసీఆర్ తో పాటు మరికొంతమంది పార్టీ ప్రతినిధులు, సిట్టింగ్ ఎంపీ, బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ మద్దతుగా పార్టీ జాతీయ, రాష్ట్ర అగ్రనేతలు జిల్లాలోని ఆయా నియోజకవర్గాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించి ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు.

**ఎన్నికల నోటిఫికేషన్ మొదలుకొని..**

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం లోక సభ ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేషను విడుదల అయింది. అయితే ఎన్నికల నోటిఫికేషన్ రోజు నుంచే నామినేషన్ల స్వీకరణ అధికారులు జరిపారు. నామినేషన్లను దాఖలు చేసేందుకుగాను ఏప్రిల్ 25 వరకు ఎన్నికల సంఘం గడువిచ్చింది. ఏప్రిల్ 26న నామినేషన్లను ఎన్నికల అధికారులు పరిశీలించారు. నామినేషన్ల ఉపసంహరణకుగాను ఏప్రిల్ 29 వరకు గడువిచ్చారు. మే 13న పోలింగ్ జరుగనుండగా జూన్ 4న ఓట్ల లెక్కింపుతో పాటు ఎన్నికల ఫలితాలను వెల్లడించనున్నారు.

**పల్లెల్లో ప్రలోభాల పర్వం షురూ...**

పార్లమెంట్ ఎన్నికలకు ప్రచార గడువు ముగియడంతో జగిత్యాల జిల్లాలో ప్రలోభాల పర్వం మొదలైంది. దాదాపు అన్ని రాజకీయ పార్టీలు డబ్బుల పంపకాలపై దృష్టి సారించాయని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఓటుకింత అంటే లెక్కగట్టి పోల్ చిట్టీలతో పాటు నగదును అందిస్తున్నారని, తమకు అనుకూలమైన ప్రాంతాల్లో అభ్యర్థులు తమకు విశ్వాసంగా ఉండే నాయకులు, అనుచరులతో పంపకాలు జరుగుతున్నారు. ఓ వైపు అధికారులు తనిఖీలు చేపడుతూ అక్రమంగా రవాణా చేస్తున్న నగదును పట్టుకుంటున్నా వారి కండ్లు గప్పి గమ్యస్థానాలకు చేరవేస్తున్నారు. పోలీసుల నిఘా ఉంటుందనే ముందే ఊహించిన ఆయా పార్టీల నాయకులు ముందుగానే తమకు కావాల్సిన చోట్లకు నగదు తరలించి చివరి రెండు రోజుల్లో పంపకాలు జరిపేందుకు చూస్తున్నారని విశ్వసనీయ వర్గాల సమాచారం. దీంతో పోలీసులు కూడా అప్రమత్తమై రోడ్లపై చెకింగ్ లు మరింత తీవ్రతరం చేశారు. ఎక్కడికక్కడ ప్రత్యేక తనిఖీలు చేపడుతూ అనుమానస్పదంగా ఉన్న వాహనాలను తనిఖీ చేస్తూ అక్రమంగా తరలిస్తున్న డబ్బును ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

**మూడు రోజులు మద్యం దుకాణాలు బంద్**

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జగిత్యాల జిల్లా వ్యాప్తంగా మూడు రోజుల పాటు మద్యం అమ్మకాలు నిలిచిపోనున్నాయి. ఎన్నికల నేపథ్యంలో ఈనెల 11 సాయంత్రం ఐదు గంటల నుంచి ఈనెల 13 సోమవారం పోలింగ్ ముగిసేంత వరకు మద్యం దుకాణాలు మూసి వేయాలని అధికారులు చేసిన ఆదేశాలతో అన్ని పార్టీల నాయకులు ముందే అప్రమత్తమయ్యారు. ముందుగానే మద్యం దుకాణాల నుంచి పెద్ద మొత్తంలో కొనుగోలు చేసి డంప్ చేశారనే ప్రచారం జరుగుతోంది. ఏ ఎన్నికలైనా మద్యం, మాంసాహారం, నగదు పంపిణీలది ప్రధాన పాత్ర కావడం, అవి లేనిదే నాయకులు, కార్యకర్తలు ముందుకు రాకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో వీటి కొరత రాకుండా నాయకులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే అన్ని పార్టీల నాయకులు పోటాపోటీగా ఓటర్లకు డబ్బు, మద్యం పంపిణీ చేసినట్లు సమాచారం. ఎలాగైనా సరే తమ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవడమే లక్ష్యంగా కింది సాయి నాయకులు, కార్యకర్తలు పోటాపోటీగా ముందుకు సాగుతున్నారు.

**జిల్లాలో 144 సెక్షన్ అమలు**

ఎన్నికలు ముగిసే వరకు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉండనుంది. 48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో జిల్లా యేతర వ్యక్తులు ఎవరు కూడా జిల్లాలో ఉండకూడదని ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, ఎంసీసీ, పోలీస్ అధికారులు అందరినీ అప్రమత్తం చేశారు. కళ్యాణ మండపాలు, హోటళ్లు, లాడ్జింగ్‌లు తనిఖీ చేసేందుకు రంగం సిద్ధం చేశారు. ఎన్నికలు ముగిసే వరకు జిల్లాలో మద్యం షాపులను మూసివేయనున్నారు. సైలెన్స్ పీరియడ్‌లో భాగంగా ఈనెల 11వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ఎలాంటి అభ్యంతకరమైన, రాజకీయపరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్‌లపై ఎన్నికల సంఘం నిషేధించింది. సామాజిక మాధ్యమాలలో వచ్చే బల్క్ ఎస్ఎంఎస్‌లను నిశితంగా పరిశీలించనున్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే వెంటనే స్థానిక అధికారులకు, పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు కోరుతున్నారు.

**ఇక రెండు రోజులు కార్యకర్తల వంతు**

సుమారు గత నెల రోజులుగా ప్రధాన పార్టీల అభ్యర్థులు పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో తమకున్న సమయాన్ని వినియోగిస్తూ తమ సెగ్మెంట్ పరిధిలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓట్లను ఆకట్టుకోవడమే లక్ష్యంగా, సభలు, సమావేశాలు ర్యాలీలు నిర్వహిస్తూ ప్రచారాన్ని హోరెత్తించారు. ప్రస్తుతం ప్రచారపర్వం ముగియడంతో జిల్లా వ్యాప్తంగా రెండు రోజుల పాటు నిశ్శబ్ద వాతావరణం నెలకొననుంది. అయితే ప్రచారం చేయకున్నప్పటికీ ఆయా పార్టీలకు చెందిన కార్యకర్తలు లోలోపల ఓటర్లను కలుస్తూ అవసరమైన తాయిలాలు సమర్పిస్తూ తమ పార్టీ అభ్యర్థికే ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. మొన్నటి వరకు అభ్యర్థులు నాయకులు, కార్యకర్తలు సహాయంతో ప్రచారం నిర్వహించినప్పటికీ ప్రస్తుతం పోలింగ్ కు ఈ రెండు రోజులే కీలకం కావడంతో కార్యకర్తలు రంగంలోకి దిగనున్నారు. పార్టీ అభ్యర్థులు, నాయకుల కంటే కార్యకర్తలకు మాత్రమే ఓటర్ నాడి తెలుసుకునే అవకాశం ఉండడంతో పార్టీ అగ్రనేతలు ఈ రెండు రోజులు కూడా కార్యకర్తల సేవలను విస్తృతంగా వినియోగించుకోనున్నారు. ఎక్కువ శాతం ఓటరు యొక్క మనోగతం కార్యకర్తలకే తెలిసి ఉండడంతో వారి ద్వారా ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు.

# బైక్ ర్యాలీ తో జోష్ పెంచిన వొడితల ప్రణవ్

**బై బై మోడీ... బై బై బండి**





జమ్మికుంట, మే11( ప్రజా జ్యోతి):హుజురాబాద్, జమ్మికుంట పట్టణలలో ఐదు మండలాల నుండి వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలతో బైక్ ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ కార్యకర్త లలో హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఫుల్ జోష్ ను పెంచారు. కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రాజేందర్ రావు గెలుపే లక్ష్యంగా ఐదు మండలాలలో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలలో ఉత్సాహాన్ని నింపుతూ ప్రభుత్వం అండగా ఉందని తెలుపుతూ బై బై మోడీ.. బై బై బండి అంటూ తనదైన శైలిలో బైక్ ర్యాలీ చేశారు. హుజురాబాద్,నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ.. హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో బైక్ ర్యాలీ చేస్తూ. జమ్మికుంట వరకు చేరుకొని జమ్మికుంట పట్టణంలోని, మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డ్ లో బైక్ ర్యాలీ చేస్తూ ఫ్లైఓవర్ మీదుగా కొత్తపల్లి లో ర్యాలీ నిర్వహించారు...ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలను ఆదుకునే బాధ్యత కాంగ్రెస్ పార్టీదని, అధికారంలో రాకముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదు హామీలను నెరవేర్చడం జరిగిందన్నారు...ఎన్నికలు పూర్తి కాగానే తెల్ల రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు, కొత్త పింఛన్లు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. పేదల కోసం ప్రతి నియోజకవర్గంలో 2500 ఇందిరమ్మ ఇండ్లను నిర్మించడం జరుగుతుందని, రైతన్నల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని పూర్తి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్య స్థాపన కోసం భారతదేశ ప్రధానిగా రాహుల్ గాంధీ ఉండడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త చేతి గుర్తుకు ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థి రాజేందర్రావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఏడు నియోజకవర్గాలలో హుజురాబాద్ నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీ వచ్చేలా మిగిలిన ఈ రెండు రోజులు కార్యకర్తలందరూ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు.ఈ బైక్ ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు పీసీసీ మెంబర్ పత్తి కృష్ణారెడ్డి, సుంకరి రమేష్,సాయిని రవి, పొన్నగంటి మల్లయ్య, దేశిని కోటి. సజ్జు, సలీం,బొంగోని వీరన్న, సారంగం, రావికంటి రాజు, మేడిపల్లి రవీందర్, సదానందం తదితరులు పాల్గొన్నారు..

# జవాన్లను అవమానించిన కాంగ్రెస్ కు ఓటేస్తారా?

సిరిసిల్ల టౌన్: మే 11(ప్రజా జ్యోతి): సర్జికల్ స్ట్రయిక్స్ చేసిన జవాన్లను అవమానించిన కాంగ్రెస్ కు ఓటెందుకు వేయాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. సర్జికల్ స్ట్రయిక్స్ ను సమర్థించే ప్రజలంతా బీజేపీకి ఓటేయాలని కోరారు. గాడిద గుడ్డు పెట్టదు... 6 గ్యారంటీలుసహా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయదని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ బిడ్డను కావడం, హిందువుగా పుట్టడం తన అద్రుష్టంగా భావిస్తున్నానని చెప్పిన బండి సంజయ్ ముస్లిములంతా ఒక్కటై తనను ఓడించాలని కేసీఆర్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. "నేను హిందువుల ఓటు బ్యాంకుతో బంపర్ మెజారిటీతో గెలుస్తా... మరి కేసీఆర్ నీ పార్టీ అభ్యర్థి ఓడిపోతే మతం మార్చుకుని బీఆర్ఎస్ దుకాణం బంద్ చేస్తవా? కేసీఆర్. నువ్వు హిందువైతే... నీ బాడీలో మందు కాకుండా రక్తమే ప్రవహిస్తే నా సవాల్ ను స్వీకరించాలి."అని సవాల్ విసిరారు. హిందువులంతా ఏకమై బీజేపీని గెలిపించి హిందువుల దమ్ము చూపాలని పిలుపునిచ్చారు. సర్జికల్ స్ట్రయిట్ జరిగిందనే ఆధారాలున్నాయా? అంటూ రేవంత్ రెడ్డి దేశ రక్షణ కోసం పోరాడుతున్న జవాన్లను అవమానిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో బీఆర్ఎస్ కు 14 సీట్లు వస్తాయని, అవకాశమొస్తే ప్రధాని రేసులో ఉంటానంటూ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ "సీఎం పదవి పోయినంక కేసీఆర్ ట్యాంక్ బండ్ పై పెట్టె పట్టుకుని చిలుక జోస్యం చెబుతున్నట్లుంది. అందుకే 14 సీట్లు, ప్రధాని అంటూ చిలుక పలుకలు పలుకుతున్నడు. అసలా పార్టీకి ఒక్కటంటే ఒక్క సీటు కూడా రాదు"అని వ్యాఖ్యానించారు.

పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి తుది రోజైన శనివారం సాయంత్రం సిరిసిల్ల నియోజకవర్గంలో భారీ ఎత్తున యువత తనకు మద్దతుగా నిర్వహించిన రోడ్ షోకు హాజరయ్యారు. సంజయ్ తో కలిసి సిరిసిల్ల పట్టణమంతా బైక్ ర్యాలీలపై తిరిగిన యువత బీజేపీకి ఓటేయాలని నినదించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడారు.. కాంగ్రెస్, బిఆర్ఎస్ వాళ్లు ఓటుకు రూ.వెయ్యి నుండి రూ.5 వేలు పంచుతున్నారు. బీజేపీ కార్యకర్తలారా... ఎవరైనా పైసలు పంచితే వాటిని గుంజుకొని పేదలకు పంచండి. అధికార దాహంతో ఉన్న కాంగ్రెస్ వాళ్లకు వాళ్ళ నేతలు ఇచ్చే పైసలు ఏమీ సరిపోతాయి. ఎప్పుడూ వచ్చింది కాదు



బుల్లెట్ దిగిందా లేదా మాదిరి పార్లమెంట్ అభివృద్ధి కోసం నిధులు తీసుకొచ్చా. లేఖలు రాశానని చెప్పే వినోద్ రావు ప్రసాద స్కీమ్ కింద వేములవాడ , కొండగట్టు ఆలయాల అభివ్రుది కోస్ ఎందుకు లేఖలు రాయలేదు? వస్త్ర పరిశ్రమ కష్టాల్లో ఉంటే వినోద్ రావు ఎందుకు లేఖలు రాయలేదు. ఆర్వోబి కోసం వినోద్ రావు లేఖలు ఎందుకు రాయలేదు. కరీంనగర్ పార్లమెంటు అభివృధి కోసం 12 వేల కోట్ల రూపాయలు తీసుకొచ్చిన. నా మీద పోటీ చేస్ కాంగ్రెస్ , బిఆర్ ఎస్ నేతలు ఎప్పుడైనా మీ కోసం కోట్లాడారా? కాంగ్రెస్ అభ్యర్థి వాళ్ల అయ్యా పేరు చెప్పుకొని వస్తుండు. మీరు గెలిపించిన బండి సంజయ్ మీదా 109 కేసులు ఉన్నాయి ప్రజల కోసం నిరంతరం కొట్లాడి జైలుకు పోయింది నేను. ఉద్యోగుల జీతాలు కోసం, నేతన్నల కోసం కొట్లాడింది నేను. కరోనా టైం లో సిరిసిల్ల కొవిడ్ వార్డుల్లో తిరిగినా వ్యక్తిని. మీ మీద విశ్వాసం తో కుటుంబం వదిలి వచ్చి మీ కోసం కొట్లాడుతున్నా. నేను పక్కా లోకల్.కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులు నాన్ లోకల్. ఫామ్ హౌస్ లో పండుకున్న కేసిఆర్ బజారుకు గుంజు కొచ్చిన వ్యక్తిని. కేసిఆర్ కొడుకు సిరిసిల్లకు వస్తె బీజేపీ కార్యకర్తలను గృహ నిర్భంధం చేశారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో 6 గ్యారంటీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చింది. 100 రోజులు దాటిన అమలు కానీ 6 గ్యారెంటీలు కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు ఇచ్చింది గాడిద గుడ్డు. సిఎం రేవంత్ అన్న గాడిద గుడ్డు పట్టుకొని తిరుగుతుండు. గాడిద గుడ్డు పెట్టదు.. 6 గ్యారంటీలు సహా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేయదు. కేసిఆర్ కొత్త డ్రామా తో బయలుదేరిండు. చిలక జోస్యం పేరుతో ఫామ్ హౌస్ బయట దుకాణం పెట్టిండు. దేశానికి నరేంద్ర మోడీ లేని ప్రధానిని ఊహించుకుంటున్నారా? ప్రధాని గా మోదీ దిగిపోతే సామాన్యుడిలా భుజానికి సంచి వేసుకొని వెళ్ళిపోతాడు.

ముస్లింలు ఒక్కటి అయ్యి బండి సంజయ్ ను ఒడగొట్టాలని కేసిఆర్ అంటున్నాడు. నేను కేసిఆర్ కి సవాల్ చేస్తున్నా...నేను ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటా. నువ్వు ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటావా.. మతం మార్చుకొని ముస్లిం మతం స్వీకరిస్తవా? కేసిఆర్ అన్న వ్యాఖ్యలను హిందువులు ఆలోచించుకోవాలి. గత ఎన్నికల్లో మాదిరి హిందువులు కేసిఆర్ కి బుద్ధి చెప్పాలి. హిందువుగా పుట్టినందుకు అదృష్టంగా భావిస్తున్నా. 12 శాతం ముస్లిం ఓట్ల తో గెల్సుతా అన్న కేసిఆర్ కి 80 శాతం ఉన్న హిందువులు తగిన రీతిలో బుద్ధి చెప్పాలి. సర్జికల్ స్ట్రైక్ ని వ్యతిరేకించే కాంగ్రెస్ పార్టీ కావాలా? దేశాన్ని రక్షించే మోదీ కావాలా ? తేల్చుకోండి. కాంగ్రెస్ వాళ్ళది ఇటలీ జాతి. ఇటలీ నేషనల్ పార్టీ.సర్జికల్ స్ట్రైక్ ని వ్యతిరేకించే కాంగ్రెస్ పార్టీకి ఓటేయండి? సమర్థించే వారు బీజేపీకి ఓటేయండి. మోదీ ప్రధాని కాకపోతే కాంగ్రెస్ వాళ్ళు దేశాన్ని సర్వ నాశనం చేస్తారు. దేశంలో ముస్లిం జనాభా 43 శాతం పెరిగింది. 8 శాతం హిందువుల జనాభా తగ్గింది. ముస్లిం జనాభాను పెంచుకొని దేశాన్ని అధోగతి పాలు చేయాలని వాళ్ళు భావిస్తున్నారు. రాబోయే రోజుల్లో హిందువుల పరిస్థితి ఏందో ఆలోచించుకొని ఓటేయండి. ప్రధాని అభ్యర్థి లేని పార్టీకి ఎలా ఓటేస్తారు అన్నా. ఢిల్లీలో గెలిచే పార్టీకి ఓటేస్తే మీ ఓటుకు విలువ. మీరు నాకు ఓటేస్తే నేను వెళ్లి మోదీకి ఓటేస్తా. ఫోన్ ట్యాపింగ్ తో సిరిసిల్లకు చెడ్డ పేరు వచ్చింది. దుబాయ్ శేఖర్ కాస్తా కేసిఆర్ అయినట్లు అజయ్ రావు కాస్తా కేటీఆర్ అయ్యిండు. జై శ్రీరామ్ అనొద్దు అన్న కేటిఆర్ తన పేరులో రాముడు పేరు తొలగించుకోవాలి. తెలంగాణలో బీజేపీ 12 పార్లమెంటు సీట్లు గెలవబోతోంది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..





## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించండి

సుల్తానాబాద్ మే 11 (ప్రజా జ్యోతి) పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించిన ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు కల్లేపల్లి శంకర్ సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ అంబేద్కర్ కాలనీలో కాంగ్రెస్ ప్రచారం జోరుగా కొనసాగుతుంది ఇంటింటికి తిరుగుతూ కాకా మనవడు కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని శనివారం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కల్లేపల్లి శ్రావణ్ నంబయ్య పృథ్వీరాజ్ చంద్రమౌళి తో పాటు కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు

## పోలింగ్ రోజు మే -13న వేతనంతో కూడిన సెలవు

**పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్**



పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి) మే- 11:మే 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించిందని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. మే 13న సోమవారం అన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు, వాణిజ్య సంస్థలు, దుకాణం, వ్యాపార సంస్థలలో పనిచేసే కార్మికులకు వేతనంతో కూడిన సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని, ఈ సందర్భంగా అందరూ పోలింగ్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

## కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 5 న్యాయ గ్యారంటీలు అమలు

**పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మే 11: ఎలిగేడు మండలంలోని శివపల్లి,దూళికట్ట, ముప్పిరితోట గ్రామాలల్లో పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మహాత్మ గాంధీ ఉపాధి హామీ కూలీలను కలిసి ఈ నెల 13 న జరగబోయే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు బ్యాలెట్ బాక్స్ లో సీరియల్ నెం 03 పైన హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ భారీ మెజారిటీతో గెలిపించాలని ఉపాధి హామీ కూలీలను మరియు గ్రామాల ప్రజలను పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు కోరారు.



## పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



ఇల్లంతకుంట మే 11 (ప్రజా జ్యోతి )ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకస్మిక తనిఖీ చేశారు .పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్లో పలు రికార్డులను పరిశీలించి,పోలీస్ స్టేషన్లో గల పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి నేరాలు జరుగుతున్నాయనే అంశాలను అడిగి తెలుసుకొని నేరాల నియాత్రణకు కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూపోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా అధికారులు ,సిబ్బంది విధులు నిర్వహించాలని, బ్లూకోట్స్ ,పెట్రో కార్ సిబ్బంది 24 గంటలపాటు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని,విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకరావలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు వాహనాల తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని అన్నారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా, ఎన్నికల సమయంలో సమస్యలును సృష్టించే వారి పై పూర్తి నిఘా ఉంచాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని నేరస్తుల, రౌడీ షీటర్ల వివరాలు,స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు.గతంలో ఎన్నికల సమయంలో గొడవలు చేసిన లేదా అల్లర్లను సృష్టించి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే వారిపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని,వారిని సంబంధిత అధికారుల ఎదుట బైండోవర్ చేయాలన్నారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో జిల్లా , కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్,రూట్ మార్చ్ లు నిర్వహించి ఓటర్ల కు భద్రతా భావాన్ని కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ సదన్ కుమార్,ఎస్.ఐ రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటింగ్ శాతాన్ని పకడ్బందీగా నమోదు చేయాలి

**కలెక్టర్ అనురాగ్ జయంతి**



సిరిసిల్ల, మే 13, (ప్రజాజ్యోతి): ఈ నెల 13 వ తేదీన లోక్ సభ ఎన్నికల ఓటింగ్ శాతాన్ని ఎప్పటికప్పుడు పకడ్బందీగా నమోదు చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో సిరిసిల్ల, వేములవాడ, ఏఆర్ఓలు, ఎన్నికల నోడల్ ఆఫీసర్స్, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఓటింగ్ శాతం నమోదు పై శనివారం వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడారు. టెక్నాలజీని వాడుకొని ఎన్నికల పోలింగ్ శాతాన్ని నిర్దేశించిన సమయం ప్రకారం నమోదు చేయాలని సూచించారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లను ఉదయం, రాత్రి వేళలో ఉండేలా చూసుకోవాలని, ఇంటర్నెట్, ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఇక్కడ అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యా నాయక్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్, జడ్పీ సీఈవో ఉమారాణి, డీఆర్డీవో శేషాద్రి, నోడల్ ఆఫీసర్ రఫీ, సీపీఓ శ్రీనివాసాచారి, ఏఓ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.